# యవ్వనస్తుల ప్రపంచం

జూన్ 2024



నీకు లభించే
సదావకాశమును సద్వినియోగించుకో!

# ఆటంకములను దాటవచ్చును!



# ప్రధాన ద్వారము

# అడ్డంకులను దాటు !

ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె) ! యేసు క్రీస్తు నామములో ప్రియమైన శుభములు !
వేసవి సెలవులు సంతోషముగా గడిపారా? వేసవి సెలవులు ముగించి పాఠశాల/కళాశాలకు వెళ్ళుటకు సిద్ధమయ్యారా? తరువాత విద్యాసంవత్సరములో అడుగు పెట్టే మీ అందరికొరకు మేము ప్రార్థించుచున్నాము. ప్రభువు మీతో కూడ ఉండి కాపాడి నడిపించును.
ఈ నెల "ఆటంకములను దాటి వెళ్లు" అనే శీర్షికలో మనము అనేక విషయములను చూడబోవుచున్నాము.

## "ప్రాకారములను పడగొట్టువాడు వారికి ముందుగా పోవును !"

నేడు సాధించవలెను అని, చరిత్ర సృష్టించాలి అనబడే ఉద్దేశముతో ముందుకు సాగె సమయములో, కొద్ది ఆటంకములు వచ్చినవెంటనే సొమ్మసిల్లి కృంగిపోవుచున్నారా. ఇంకా కొందరు తమయొక్క సమస్యలే రాకూడదు అని ఆలోచిస్తున్నారు. అదే విధంగా జ్యోతి తనయొక్క జీవితములో పలు ఆటంకములనిమిత్తము ముందుకు సాగె అవకాశము, మార్గములేకుండా ఉండెను. కాని ఆ ఆటంకములను దాటి, పేదరికము అనబడే చీకటి తనను తనయొక్క సామర్థ్యమును మూసివేయకుండునట్లు లేచారు. హర్డింగ్ పరుగు పందెములో (Hurdling) పలు సాధనలను చేసి, 9 నెలలలో 9 సార్లు National Record Breakను సాధించి, ఇండియాలోగల అందరిచేతను అభినందనలను పొందుకొన్నవారే జ్యోతి. 2024 Paris Olympicలో Jyothi బంగారు సాధిస్తారు అని ఇండియా ఎదురుచూస్తున్నది.

యవ్వనస్థుడా ! నేడు నీ యొక్క జీవితములో శత్రువు పలు ఆటంకములను మరియు నిరాశలను తీసుకొని వచ్చి నిన్ను అదిమివేయుటకు, నశించుటకును వ్యూహముతో వచ్చినను, నీతో ఉండి నీ కొరకు యుద్ధము చేయుటకు ఒకరు కలరు. నీ యొక్క ఆటంకములను నీకు కొండ వలె తెలియవచ్చును. కాబట్టి ఆయనను ఆనుకొని నీవు నిలబడునప్పుడు ఆయన నీకొరకు వ్యాజ్యెమాడును, బ్రతిమాలుకొని మాట్లాడును, యుద్ధము చేయును, ఆటంకములను తొలగించును.



**ఆయన విశాలమైన ఎర్ర సముద్రమును చీల్చును !**

**వేగముగా ప్రవహించిన యోర్దాను నదిని నిలిపినవారు !**


**బలమైన యెరికో కోటను నేలమట్టము చేసినవారు !**

**బండను చీల్చి నీటిని కుమ్మరింపజేసినవారు !**

ఇలా ఆశ్చర్యకారములను, అద్భుతకార్యములను చేసిన దేవుడు, మీ జీవితములోను చేసి, మిమ్మల్ని లేపి ఇంకా పరుగెత్తజేయును; ఉజ్జీవ కార్యక్రమములో నీకు ముందు నిలబడి పనిచేయిపించును.

నీ యొక్క వైకల్యంలో ఆయన పనిచేయును, ఆయన యొక్క హస్తము నిన్ను వదిలి తొలగిపోకుండును. కొండలను కదిలించువాడు నీతో ఉన్నారు. ఆయన నీ ద్వారా గ్రహించలేని కార్యములను చేయును. దేవుని కృప మీతో కూడ ఉండును గాక!

క్రీస్తు పరిచర్యలో
**మోహన్ సి. లాజరస్**



# చిప్పలో ముత్యం



## గాయు

లేత యవ్వనస్థులకు నా యొక్క శుభాకాంక్షలు. ఈ నెల చిప్పలో ముత్యం అనబడే శీర్షికలో మనము చూడబోయే వ్యక్తి గాయు. గాయు అనబడే పేరులో క్రొత్త నిబంధనలో కొంతమంది ఉన్నారు. కాని నేడు మనము చూడబోయే గాయు 2 యోహానులో వచ్చే వ్యక్తి. 3 యోహానులో, 'ప్రియమైన గాయునకు' అని తన యొక్క పత్రికను యోహాను ప్రారంభించుచున్నారు. యోహాను గాయును "ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను" (3 యోహాను 2) అని అకాంక్షించాడు. యోహాను గాయు గురించి చెప్పునప్పుడు తనని "సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నావు గనుక సహోదరులు వచ్చి నీ సత్యప్రవర్తనను గూర్చి సాక్ష్యము చెప్పగా విని బహుగా సంతోషించితిని." గాయు తనయొక్క సహోదరునికి మాత్రమే కాదు అన్యులకు కూడ సత్యవర్తనుడుగా ఉన్నవాడు. నిజాయితీ ఉన్నది మాత్రమే కాదు వారిని ఉపచారము కూడ చేసియున్నారు.

యోహాను గాయునకు కృతజ్ఞతలు మాత్రము చెప్పుటకు పత్రికను వ్రాయలేదు. ముఖ్యమైన సమస్యను ఎదుర్కొనుట కొరకే ఈ పత్రికను వ్రాసియున్నారు. గాయు గురించి అనేక విషయములు మనకు తెలియదు. కాని ఆయన యొక్క జీవితమును గురించి ఆ ఘట్టములో చెప్పబడిన కొన్ని విషయములు మనకు అనేక విషయములను గురించి ఇచ్చియున్నారు.

గాయు వద్ద కనబడిన మిక్కిలి పెద్ద బలము సత్యములో నడుచుట. పలు ఉపదేశములు నాడు కనబడినను సత్యమును తృణీకరించకుండా నిజమైన సత్యములో నిలబడ్డారు. మరియు పరిచారకులను ఉపచారము చేయుటయందు తప్పని వ్యక్తి. ఈ రెండు గుణములే ఆయనను గురించి మనము తెలుసుకొనుటకు సహాయపడుచున్నది. అందరివద్దను మంచి సాక్ష్యమును పొందుకొనిన వారు. యోహానుకు కుమారుడైనవాడు. అపోస్తలుడైన యోహాను వ్రాసిన 3 యోహాను చిన్న పుస్తకమైనను. అందులో పొందుపరచబడిన గాయు యొక్క జీవితము క్రైస్తవులకు మిక్కిలి ఉపయోగకరమైనదిగా ఉండును.

**ప్రియమైన యవ్వనస్థులారా, గాయు వలె సత్యవర్తనులుగా ఉండండి, సత్యమునందు స్థిరముగా ఉండండి.**

# కుటుంబ రక్షణలో దేవుని చిత్తం





హాయ్, నా పేరు ఊర్వశి, ఇతర పిల్లల జీవితమువలె నా చిన్ననాటి జీవితం నాకు సంతోషముగా ఉండలేదు. నాకు తల్లిగారు లేరు. నాకు ఒక అన్న మరియు ఒక తమ్ముడు ఉన్నారు. నా తండ్రిగారు ఒక త్రాగుబోతు. నేను సంతోషముగా నవ్వుతూ మాట్లాడితేనే, ఇతర పిల్లలతో కలిసి ఆట్లాడితేనో అతనికి నచ్చదు.



ఇటువంటి పరిస్థితిలో, నేను కళాశాలలో మొదటి సంవత్సరము చదువుచున్నప్పుడు, యేసయ్యను గురించి విని ఆయనను నా జీవితములో స్వంత రక్షకునిగా అంగీకరించాను. ఆ రోజు మొదలుకొని నేను జీవితములో పోరాటములు ప్రారంభమయ్యింది. నేను యేసయ్యను అంగీకరించినందువలన నా జీవితమును ముగించేయాలి అని తలంచారు.

నా అన్నగారికి ఆయనే మద్యపానాన్ని తీసి ఇచ్చేవారు. ఇద్దరు పూర్తిగా త్రాగివేసి నన్ను బాగ మోసముగా కొట్టేవారు. ప్రతిరోజు నా మొహములో, చేతులలో గాయముతో నేను కళాశాలకు వెళ్లేదానిని. అందరు నన్ను వెక్కిరించి నవ్వేవారు. ఇలాగే రోజులుగా నెలలుగా



గడిచిపోయినది. ప్రతిరోజు కొట్టడము, దెబ్బలు తిని నా శరీరము మొత్తం గాయముతో, మనస్సులో మిక్కిలి వేదనతో జీవిస్తూ వచ్చాను.

కాని వీటన్నిటిని యేసయ్య మీదున్న నా యొక్క ప్రేమను కదిలించలేదు, నేను, ఇంటిని వదిలి బయటికి వెళ్లకుండా అక్కడే క్రైస్తవురాలిగా జీవిస్తూ ఉన్నాను అన్నదానిని గ్రహించి నా తండ్రిగారు, నన్ను తరిమివేయుటకు వేరే క్రొత్త పద్ధతిని గైకొన్నారు. నా తండ్రిగారు, త్రాగివేసి మిక్కిలి మోసకరముగా నన్ను కొట్టేవారు. తరువాత



ఇరుగుపొరుగు వారిని పిలిచి, “ఈమె ఒక వ్యభిచారి, వ్యభిచారములో పాలుపంచుకొనియున్నది” అని అందరివద్దను చెప్పి నన్ను తప్పుగా నడిపించారు. ఆ వేదనను వివరించుటకు మాటలు లేవు. అన్ని శ్రమలకు లోనయ్యాను.



నా కుటుంబికులు అందరు వేరే మతస్థులుగా ఉండే పరిస్థితులో నేను మాత్రము యేసయ్యను అంగీకరించినందువలన కుటుంబము యొక్క గౌరవము పోయినది అని తలంచి, నన్ను మిక్కిలి అవమానపరచి, ఇంటిని వదిలి బయటికి వెళ్లుటకు ఏమేమి చేయుటకు అవుతుందో అన్ని విషయములను నా తండ్రిగారు అన్నగారు చేశారు. నా తమ్ముడు మాత్రము నా మీద కనికరపడి నాకు ఆదరణగా ఉన్నాడు. అందరు నా తండ్రిగారియొక్క మాటలను నమ్మారు. నేను నా తమ్ముడు చెప్పేదానికి వచ్చిన మాటలను ఎవ్వరు పట్టించుకోలేదు, నమ్మలేదు.


ఇలా పరిస్థితులు నాకు వ్యతిరేకముగా ఉండినను, మేము నమ్మకమును కోల్పోకుండా ప్రార్థించుచున్నాము. కాని ఒక రోజు నా తండ్రిగారు, అన్నగారు నన్ను కొన్ని గంటలసేపు కొట్టివేసి మధ్యరాత్రి 12 గంటల ప్రాంతములో దగ్గరలో గల రక్షణశాఖ కార్యాలయములో మిక్కిలి మోసకరమైన పరిస్థితిలో నన్ను వదిలివేసినది కాకుండా, నా తండ్రిగారు, “ఈమె ఒక వ్యభిచారి ఇక్కడనే ఈమెను ఉంచుకొనండి, ఏమి కావాలన్న ఈమెతో చేసుకొనండి” అని రక్షణశాఖ వారితో చెప్పి నన్ను ఒంటరిగా అక్కడ పోలీసు కార్యాలయములో వదిలివేసి వెళ్లారు. నన్ను కన్న తండ్రిగారే ఇంత క్రిందిస్థాయిగా నన్ను నడిపించినదానిని చూసిన నేను మిక్కిలి కృంగిపోయాను. నా హృదయము ముక్కలుముక్కలుగా విరిగిపోయినది. యేసు నా జీవితములో ఉండినట్లయితే, అతనికొరకు ఇన్ని కొట్లు, దెబ్బలు, వ్యర్థమైన నిందలు అవమానములు పొందుకొన్నాను. కాని పోలీసు కార్యాలయములో వదిలివేయబడినప్పుడు. ముందు ఉన్నటువంటి నమ్మకము, ధైర్యము కూడ లేదు. నా హృదయము తడబడినది. అయ్యినను దేవుని మీద ఉన్నటువంటి విశ్వాసము తగ్గలేదు. దేవుడు నా జీవితము కొరకు ఒక అందమైన ప్రణాళికను సిద్ధము చేసియున్నారు అన్నదానిని మాత్రము గ్రహించియున్నాను.



**“కాని వీటన్నిటిని యేసయ్య మీద గల ప్రేమను కదిలించలేదు”**

**“మేము నమ్మకమును కోల్పోకుండా ప్రార్థించుచున్నాము.”**





ఆ మధ్యరాత్రిలో నా తమ్ముడు పోలీసు కార్యాలమునకు పరిగెత్తి వచ్చి అక్కడున్న అనేకుల వద్ద సహాయముకొరకు ఏడ్చాడు. ఎవ్వరు సహాయము చేయుటకు ముందుకు రాలేదు. పోలీసు వారితో, “నా అక్క ఏమి చేయలేదు ఆమె వ్యభిచారిణి కాదు, ఆమె పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేయుచున్నది” అని అతను ఎంతో వివరించి కూడ, ఎవ్వరు మమ్మల్ని నమ్మలేదు. ఆ క్షణమందే నేను, “ఎందుకు యేసయ్య కొరకు ఇంత పెద్ద క్రయధనమునిచ్చుచున్నాము” అని ఆలోచించాను. పోలీసు శాఖనుండి బయటికి వచ్చి తెలిసినవారి ఇంటికి ఆశ్రయము పొందాము. ఈ పరిస్థితిలో ఒక రోజు నా తమ్ముడు, నాకొక వివాహము నేను నిరంతరముగా నివసించుటకు ఇల్లు, నన్ను చూసుకొనుటకు భర్త ఉంటారు అని తలంచి, నాకు వివాహమును చేయుటకు తలంచాడు. కాని లేఖనమునకు వ్యతిరేకముగా వేరే మతమునకు చెందిన



ఒకరిని వివాహము చేసుకొనుటలో నాకు ఇష్టము లేదు. అదే సమయమునందు క్రైస్తవులైన యవ్వనులు ఎవ్వరు నాకు తెలియదు. పరిస్థితులు నేను కోరుకున్న దానివలె నాకు కుదరలేదు. కాబట్టి నా గురించి, నా కుటుంబమును గురించి బాగ తెలిసిన, నా తమ్ముడు స్నేహితుడు ఒకరు నన్ను వివాహము చేసుకొనుటకు ముందుకు వచ్చారు.

వివాహమయిన మొదటి రోజే నేను యేసయ్యను గురించి ఆయనకు చెప్పినప్పుడు ఆయన కూడ యేసయ్యను అంగీకరించారు. మేము ఇద్దరము భార్యభర్తలుగా కలిసి ఆలయమునకు వెళ్ళి యేసయ్యను ఆరాధించాము. యేసయ్య ప్రేమను గ్రహించిన నా భర్త నా అన్నగారికి యేసయ్యగురించి చెప్పారు. కొద్ది రోజులు గడిచి నా అన్నగారు యేసయ్యను తన స్వంత రక్షకునిగా అంగీకరించారు. నేను, కొన్ని సంవత్సరములుగా ప్రార్థించిన ప్రార్థనకు దేవుడు సమాధానమిచ్చారు.

దానికి తరువాత నా భర్త, సహోదరుడు కలిసి నా తండ్రిగారికి సువార్తను ప్రకటించారు. ఏమి ఆశ్చర్యము తండ్రిగారు కూడ తన హృదయమును తెరచి స్వంత రక్షకునిగా అంగీకరించారు. దేవుడు నా కన్నీటికి సమాధానమిచ్చారు. నేను వివరించలేనంత సంతోషముచేత ప్రభువు నన్ను నింపిన రోజు అది. ఇప్పుడు నా తండ్రిగారు, తన త్రాగుడు అలవాటును మానివేసి పరిచర్య చేయుచున్నారు. నా జీవితములో గొప్ప అద్భుతముగా నేను దీనిని తలంచుచున్నాను. ఎందుకనగా, క్రైస్తవురాలినిగా మారినందుకు నన్ను కొట్టి హింసించిన నా తండ్రి నేడు క్రీస్తుని అంగీకరించి ఆయన కొరకు పరిచర్య చేస్తారు అని నేను కలలో కూడ తలంచుకొనలేదు. కాని దేవుడు ఆ పెద్ద అద్భుతమును నా జీవితములో చేశారు.



నన్ను కూడ ఒక పరికరముగా ఉపయోగించి నా కుటుంబమును రక్షించిన దేవునికి అన్ని మహిమ కలుగునుగాక.

**దీనిని చదివే యవ్వనస్థులారా, యేసయ్య కొరకు ధృఢసంకల్పముతో నిలిచినందువలన, ఊర్వశి పలు శ్రమలను, అవమానములను ఎదుర్కొనింది. తొట్రిల్లిన సమయములో, యేసు కూడ ఆమెయొక్క ప్రార్థనకు వెంటనే సమాధానమునివ్వకుండా మెల్లగా ఉండినట్లుగా గ్రహించాను. ఒక వేళ మీరు కూడ ఇదే పరిస్థితిలో యేసయ్యకొరకు శ్రమలననుభవించి, పలు సంవత్సరములుగా మీ కుటుంబస్తుల యొక్క రక్షణ కొరకు ప్రార్థిస్తుండవచ్చును. ప్రార్థించి సొమ్మసిల్లి పోయియుండవచ్చును. మీ నమ్మకమును తడబడనివ్వకండి, మీ ఎదురుచూపుకొక ఫలమును అతి త్వరలో మీరు చూచెదరు. మనస్సు తడబడకుండా విశ్వాసమును పట్టుకొని, ప్రార్థనను కొనసాగించండి, అతి త్వరలో అద్భుతమును చూచెదరు.**

HAPPY

# Father's Day

June 16

# పితృ దినోత్సవము




పితృ దినోత్సవము రోజున నాన్న గారికి నచ్చిన బహుమతులు తీసివ్వడము నచ్చిన స్థలములకు తీసుకొని వెళ్లుట వంటి పలు విషయములను మనము చేస్తాము. ఈ పితృ దినోత్సవము రోజున మీ తండ్రిగారిని మీరు సంతోషముగా ఉంచుకొనుటకు ఆశపడినట్లయితే అందుకొరకు మేము కొన్ని ఐడియాలను మీకు చెప్తాము. సరె రండి ఈ పితృ దినోత్సవము రోజున మీరు తండ్రి ఎలాగంత సంతోషపరచవచ్చును అన్నదానిని చూడండి.

**ఆహారమును బహుకరించవచ్చును:** మీరు కోరుకునే ఒకరికి బహుమతులు మాత్రమే తీసి ఇవ్వవలెను అని ఆవశ్యకత లేదు. మీ తండ్రిగారికి ఇష్టమైన తినుబండారములను, విందులు మరియు ఆహారములు వండి సర్ప్రైస్ చేయవచ్చును. మీరు కూడ ఆయనతో కలిసి భోజనము చేసేటప్పుడు మిక్కిలి సంతోషముగా ఉంటుంది.

**పనులను మీరు చెయ్యవచ్చును:** దినచర్యగా మీ తండ్రిగారు ఎక్కువగా పనిచేయుచున్నారు అంటే ఆయనతో కలిసి కొన్ని పనులను చేసేటప్పుడు ఆయనకు కొంచెం విశ్రాంతి కలుగుతుంది. ఆయన విశ్రాంతి తీసుకొను సమయములో ఇద్దరు కలిసి మనస్సు విప్పి మాట్లాడి సంతోషపడవచ్చును. ఇది ఆయనకు మిక్కిలి సంతోషమును ఉత్సాహమును కలిగించును.

**నచ్చినదానిని చేసి ఇవ్వండి:** ప్రతిరోజు తండ్రి అనేవారు తనయొక్క పిల్లలకొరకు పలు విషయములను చేయుచున్నారు. అయినను మీరు ఆయనకు ఏమి చేశారు. ఈ పితృ దినోత్సవము రోజైనను ఆయన అనుభవించే కాలక్షేపమైన విషయమును మీరు చేసి ఇవ్వండి.

**సమయమును వెచ్చించండి:** ఇదే ఆయనకు మిక్కిలి పెద్ద సంతోషమును ఇచ్చును. బహుమతుల ద్వారా ఆయనను ఆశ్చర్యపరచుట, ఇంట్లో స్పా ఏర్పరచి ఇచ్చుట, విశ్రాంతి తీసుకొను సమయమును కలిగించుట, ఆయనలో నూతనోత్సాహమును కలిగించే రసాలను తయారుచేసి ఇచ్చుట వంటి పలు విషయములు మీరు చేసి ఇచ్చి ఆయనతో సమయమును వెచ్చించండి.

**సర్ప్రైస్ ప్రయాణం వెళ్లవచ్చును:** ఆయనకు నచ్చిన స్థలములకు రోడ్డు ప్రయాణము చేయవచ్చును. ఆయనను సముద్రతీరమునకు తీసుకొని వెళ్లవచ్చును. ఆయనకు నచ్చిన సంగీత కార్యక్రమములకు తీసుకొని వెళ్లవచ్చును. ఈ సంతోష క్షణాలను మీరు కెమెరాలతో చిత్రీకరించుటకు మరచిపోకండి.

**బహుమతులివ్వండి:** మీ తండ్రిగారికి నచ్చిన రంగులో ఒక అందమైన షర్టు, టీ-షర్టును బహుకరించవచ్చును. మీ తండ్రిగారి చాయాచిత్రము ముద్రించబడిన పర్సును వారికి మీరు అందించండి.

**శుభాకాంక్షల అట్ట:** మీ తండ్రిగారి మీద ఎంత ప్రేమ ఇష్టము కలిగియున్నారు అన్నదానిని వ్రాసిన అట్టను ఈ పితృ దినోత్సవము రోజున ఆయనకు బహుమతిగా అందించండి. ఇది జీవితమంత మరచిపోలేని బహుమతి ఉంటుంది.



# సొమ్మసిల్లి పోకుండ

## ఆనుకొనియుండు!



నేను ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి పెంచబడ్డాను. కాని యవ్వన ప్రాయములో నా తల్లిగారిని తండ్రిగారిని కోల్పోయాను. ప్రస్తుతం నేను నా చెల్లెలు నా యొక్క అవ్వగారితో నివసించుచున్నాము. నా తల్లిదండ్రుల మరణమునకు తరువాత పాఠశాల చదువును కొనసాగించలేక, ఒక కంపెనీలో చేరి పని చేస్తున్నాను. అయినను ప్రభువు మీద విశ్వాసమును నేను వదలలేదు. యేసయ్య నన్ను నా చెల్లెలిని హెచ్చించి ఆశీర్వదించును అని నమ్మకముకలదు. నా చెల్లెలు 8వ తరగతి ముగించుచున్నది. నేను నా కంపెనీ స్నేహితులతో పలు పాప అలవాట్లకు బానిసనయ్యాను. నా వల్ల వాటినుండి విడుదలను పొందుకొనలేకపోవుచున్నాను. "యేసయ్యను అరాధించే నేను పాపము చేయుచున్నాను" అనే అపరాధ మనస్సాక్షి నన్ను బాధించుచున్నది. ఇంకా నేను పని చేసే స్థలములో నా యొక్క Manager ప్రేమతో మెలగుటవలన, ఇంకో ఉద్యోగమునకు వెళ్లుటకు మనస్సు లేదు. ఈ కంపెనీలో ఉండుటవలన పలు పాపపు పోరాటములను ఎదుర్కొనుచున్నాను. ఇంకా నా యొక్క Managerవద్ద మెలగుట తప్పు అని తెలియుచున్నది. కాని, దానిని వదులుటకు ఇష్టము లేదు. ఇలా పలు పాపపు అలవాట్లలో చిక్కుకొనియుండునట్లు గ్రహించుచున్నాను. కాని నాకు ఏమి చేసేది అని తెలియడం లేదు. ఒక వైపు భయముగాను, మరో వైపు నా గురించి ద్వేషముగా ఉన్నది. – **ఏంజల్, కాంచీపురం.**

ప్రియమైన చెల్లెలు ఏంజల్, మీ యొక్క అంతర్గత వేదన, కన్నవారిని కోల్పోవుట, చెయ్యి విడువబడిన పరిస్థితి, ఆదరణకొరకు ఎవ్వరు లేరన్నటువంటి నొప్పి ఒక వైపు ఉండగ, మరో వైపు చదువును మధ్యలోనే ఆపివేయుట, ఇంకా పని చేసే స్థలములో పాపపు అలవాట్లకు చిక్కుకొనిన వేదన, వీటన్నిటికి పైగా MANAGERవద్ద గల తప్పుడు RELATIONSHIP మిమ్మల్ని రోజురోజుకి అణద్రొక్కుచుండుటను బాగ అర్థం చేసుకోగలుగుచున్నాము.

ఏంజల్, ప్రస్తుతం మీలో కలిగియున్న భయము, తడబాటు మిమ్మల్ని మీరు ద్వేషించేందుకు కారణముగా ఉన్నది. ఇన్ని నష్టముల మధ్యలోను మిమ్మల్ని నడిపించుకొని వచ్చిన దేవుడు ఇంకను నడిపించును. కాని ప్రస్తుతం కలిగియున్న తొట్రుపాటు, తప్పుడు సంబంధం మీ మనస్సులో గల సమాధానమును చెరిపివేసి, పెద్ద ఆపదలు కలిగించును అన్నదానిని మరచిపోవద్దు.

"ఇదిగో యుగాంతమువరకు నేను మీకు తోడైయున్నాను" అని చెప్పిన దేవుడు, మిమ్మల్ని ఇంతవరకు చెయ్యి వదలలేదు, మరువను లేదు. ఆయన వాగ్దానము చేసినట్లుగానే మిమ్మల్ని నడిపిస్తూనే ఉన్నారు.

ఏంజల్, ఈ ఇబ్బందికరమైన పరిస్థితి నుంచి మిమ్మల్ని విడిపించి, మీకు దేవుడు వాగ్దానము ఇచ్చినట్లుగానే మిమ్మల్ని హెచ్చించుటకు ఆయన ద్వారా అవుతుంది.

అందుకు మీరు యేసయ్యతో ఉండవలెను. మీరు యేసయ్యతో ఉండినట్లయితే ఆయన మీతో ఉండి. మీ



యొక్క ఆటంకములను తొలగించి మిమ్మల్ని రక్షించి, విడిపించి, కాపాడి హెచ్చించును.

మీరు ఒక ముఖ్యమైన పరిస్థితిలో ఉన్నారు, తప్పు అని తెలిసి కూడ కొనసాగినట్లయితే అది ఆపదలో వెళ్లి ముగియును. అదే సమయమునందు దేవుడిని ఆనుకొని ఆయన యొక్క శబ్దమునకు లోబడినట్లయితే ఒక ఉన్నత జీవితమును జీవించుటకు అవుతుంది.

## DANGER కొనసాగినట్లయితే వచ్చు ఆపదలు DANGER

- ఈ పాపపు అలవాట్లు మిమ్మల్ని రోజురోజుకి బానిసగా చేసి, మీరు ఆ పాపములో మునిగి, నిరంతరముగా దానికి బానిసగా మారుటకు అవకాశము కలదు.
- Manager తో గల తప్పుడు సంబంధము నిమిత్తము, మీ యొక్క Characterను అందరు తప్పుడుగా మాట్లాడుటకు, ఇంకా ఇందువలన మీ యొక్క ఉద్యోగము ఊడిపోవుటకు అవకాశము కలదు.
- ఇందువలన మీ ఇంట్లో సమస్యలు, మీకు మానసిక ఒత్తిడి కలుగవచ్చును.
- ఒక తప్పుడైన Role Model అని అందరు మిమ్మల్ని గురించి మాట్లాడుట సంభవించవచ్చును.
- ఇంట్లోను ప్రశాంతత లేకుండా, పాపపు సమస్యలతో, ఉద్యోగములో కలిగిన అవమానముతో, మనసు విరిగిపోయి తప్పుడు నిర్ణయము తీసుకొనుటకు అవకాశము కలదు.

## అందులోనుంచి బయటికి వచ్చుటకు మీరు చేయవలసిన ప్రయత్నములు

- మొదటగా దేవుడిని దుఃఖపరచు పాపపు చర్యలోను పాలుపంచుకోను అని నిర్ణయించుకొనండి.
- మీరు ఆ పాపమునకు తొలగి పరుగెత్తుటకు ప్రయత్నము చేయునప్పుడు, దేవుడు కృపను అనుగ్రహించును.
- పనిలేని స్నేహితులయొక్క స్నేహాన్నికి ముగింపు పలుకవలెను.
- Managerవద్ద మెలగుట తప్పు అని మనస్సులో ప్రభువు స్పష్టముగా మాట్లాడుచున్నప్పుడు, ఆ సంబంధమునకు ఒక ముగింపు పలుకుటకు ప్రయత్నము చెయ్యండి.
- ఎందుకు! వేరే ఉద్యోగమునకు వెళ్లినట్లయితే, మీరు ఈ విషయములనుంచి విడుదలను పొందుకొనగలరు అంటే, వేరే ఉద్యోగమును వెదకుటకు ప్రయత్నించండి.

ఇలా మీరు తీసుకునే ప్రతి ఒక్క ప్రయత్నమునకు, దేవునితో మీ యొక్క సంబంధమును నవీకరించుకొనవచ్చును.

మీరు మరల లేచుటకు అవుతుంది, పరిశుద్ధముగా జీవించి మీకు దేవుడు ఉంచియున్న శిఖరమును, మంచి జీవితమును పొందుకొనుటకు అవుతుంది.

**ఏంజల్, లేఖనములో యోసేపు అనబడే యవ్వనస్థుని జీవితములో పలు పోరాటములు, సమస్యలు, నష్టములు, వేదనలు అని ఆయన సొమ్మసిల్లి పోయినను, ప్రభువు ఆయనతో ఉండి ఆయనను బలపరచి, ఆయన అన్ని ఆటంకములను దాటుకొని వెళ్లుటకు సహాయము చేసి యోసేపును హెచ్చించారు.**


**అదే దేవుడు మీ యొక్క జీవితములోను, మీరు ఆయనను ఆనుకొని ఉండినట్లయితే ఖచ్చితముగా హెచ్చించును. నమ్మకముతో పనిచేయండి. ప్రభువు ఖచ్చితముగా సహాయము చేయును! జయమునిచ్చును!!**

# ఆటంకములను దాటుకొని వెళ్లు !



**లోకములో విజయము వైపు ముందుకు వెళ్ళుచున్నటువంటి ప్రతి ఒక్కరికి ఏదో విధములో ఆటంకములు వస్తూనే ఉంటుంది. వచ్చే ఆటంకములను దాటుకొని వెళ్లేవారే తమయొక్క జీవితములో విజయమును పొందుకొనగలరు. ప్రతి ఒక్క విజయవంతునికి వచ్చే మొదటి ఆటంకము ఏమనగా, ఆయన యొక్క మనస్సే. మనస్సు అనుకూలంగా (positive) ఆలోచించినట్లయితే చాలును దేనినైనను దాటుకొని చెయ్యవచ్చును. కాని బదులుగా 'నీ వల్ల కాదు, కష్టం' అని ప్రతికూలముగా ఆలోచించేటప్పుడు ఎవరి ద్వారా పనిచేయుటకు కుదరదు. కాబట్టి మన జీవితములో లక్ష్యము వైపుగా ముందుకు వెళ్ళునప్పుడు మానసికంగా కలుగు ఆటంకములకు దాటినట్లయితేనే చాలును సగము విజయమును పొందుకొన వచ్చును.**

ఎప్పుడైన మనము లక్ష్యము వైపు ముందుకు వెళ్లునప్పుడు మన యొక్క శ్రద్ధ దానిమీద మాత్రమే ఉండవలెను. బదులుగా, ఆటంకములను తలంచి చింతించినట్లయితే లక్ష్యము వైపు వెళ్లే ప్రయాణం చెదరి పోవును. ఉదాహరణకు మీరు పాఠశాల చదువునో లేదా కళాశాల చదువునో ముగించి ఉన్నత చదువుల కొరకో, ఉద్యోగము కొరకో ప్రయత్నించి దానిని పొందుకొన లేకుండా ఉండియుండవచ్చును, మీ యొక్క మనస్సును పరిపక్వత చెందించి ముందుకు వెళ్లండి, మీరు ఖచ్చితంగా విజయమును పొందుకొనెదరు. రెండుసార్లు దావీదు యుద్ధమునకు వెళ్ళి వెనుతిరుగునప్పుడు సిక్లగులో అమలేకీయులు వచ్చి ఆయన యొక్క వస్తువులను ఆయనకు కలిగిన సమస్తమును దోచుకొని వెళ్లిపోయారు. దీనిని చూసి మనస్సు తడబడకుండా ప్రభువు నందు తనను ధృఢపరచుకొని, ప్రభువు చెప్పిన వాక్యమును బట్టి, **"కాబట్టి దావీదు అతనియొద్దనున్న ఆరువందల మందియును బయలుదేరి"** (1 సమూయేలు 30:9). వారు బెసోరు వాగు గట్టుకు వచ్చినప్పుడు 200 మంది నిలిచిపోయారు.



దీనిని చూసి దావీదు మనస్సు తొట్రపడకుండా నాలుగువందల మందితో ముందుకు వెళ్లాడు. ఇంకా 200 మంది బెసోరు వాగు దాటుటకు వీలులేకుండా నిలిచిపోయారు. ఇలా లక్ష్యము

వైపుగా ముందుకు వెళ్లునప్పుడు ఆటంకులమీద ఆటంకులు వచ్చుచుండినను. వీటన్నిటిని చూసి దావీదు యొక్క మనస్సు సొమ్మసిల్లిపోలేదు. ప్రభువు చెప్పిన మాటలను విశ్వసించి ఇంకా ఆటంకములను దాటుకొని ముందుకు వెళ్లాడు. **"కుమారులేమి కుమార్తెలేమి దోపుడు సొమ్మేమి వారు ఎత్తికొనిపోయిన దానంతటిలో కొద్దిదేమి గొప్పదేమి యేదియు తక్కువకాకుండ దావీదు సమస్తమును రక్షించెను."** (1 సమూయేలు 30:19). ఒక వేళ దావీదు తనకు ఎదురుగా ఉన్నటువంటి ఆటంకములను చూసి సొమ్మసిల్లిపోయి మనసు కృంగిపోయియుండినట్లయితే ఖచ్చితముగా ఈ యుద్ధములో విజయమును సాధించుటకు సాధ్యపడేదికాదు. పలు ఆటంకములను దాటితేనే బ్రహ్మాండమైన విజయములను పొందుకొనుటకు అవుతుంది. ఆటంకములను చూసి సొమ్మసిల్లిపోయినట్లయితే మనము కూడ లక్ష్యమును పొందుకొనలేము.



మీ ముందుగా ఉండే లక్ష్యము వైపు ప్రతిరోజు ముందు వెళ్లండి, ఆటంకములను చూసి సొమ్మసిల్లి పోకండి. మీరు తీసుకున్న విషయములో విజయమును పొందుకొన వలెనంటే కఠిణమైన శ్రమ, ప్రయత్నము దానితోపాటు నమ్మకము మిక్కిలి అవసరము. ఎన్ని ఆటంకములు వచ్చినను దానిని దాటుకొని విజయమును పొందుకొనుటకు అవుతుంది అనేటువంటి నమ్మకము ఉండినట్లయితే మాత్రమే మీరు లక్ష్యమును పొందుకొనగలరు. ఎంత లేచి మీ యొక్క లక్ష్యమును ఆటంకపరచుటకు ముందుకు వచ్చినను వారికి స్థలమివ్వకుండా ముందుకు వెళ్లండి.

యెరూషలేము యొక్క ఆలయమును నెహెమ్యా కట్టుటకు ప్రారంభించినప్పుడు ఎన్ని ఆటంకములు, మానసిక పోరాటములు, శ్రమలు, నిందలు, అవమానములు, వ్యతిరేకతలు వచ్చినను వీటన్నిటి చూసి ఆలయమును నిర్మించే పనులో తీవ్రము ఉన్నారు. సన్బల్లట్టు టోబియ మనుష్యులను పంపి ఎన్ని సార్లు పనికి అంతరాయము కలిగించుటకు ముందుకు వెళ్లినను నెహెమ్యా దానికి స్థానమివ్వనేలేదు. **"...నేను చేయుపని గొప్పది, దానిని విడిచి మీ యొద్దకు వచ్చుటకై నేను దానినెందుకు ఆపవలెను?..."** (నెహెమ్యా 6:3) అని చెప్పి పంపారు. ఇది ఒక వైపు ఉండినను, మరోవైపు తోడుగా ఉండినవారు పనిలో శ్రద్ధ తగ్గి, లోటుపాట్లను చెప్పుకొని ఆలయమును నిర్మించే పనిలో పాలుపంచుకొనుటకు సంశయించారు. ఇలా అన్ని వైపులలోను, వీటన్నిటిని చూసి సొమ్మసిల్లి పోకుండా తనయొక్క నిర్విరామ శ్రమచేతను, ప్రయత్నముచేతను, నమ్మకము చేతను దేవుని మీద గల వైరాగ్యముచేతను యెరూషలేము యొక్క ఆలయమును విజయవంతముగా నిర్మించి ముగించారు.

నెహెమ్యాతో ఉండిన ప్రజలు బలహీనమైనవారు, వారు అతనికి భారముగాను, మనస్సు విరిగిపోవునట్లుగాను ఉన్నారు. కాని నెహెమ్యా తనను పంపిన ప్రభువును విశ్వసించారు. ఎన్ని ఆటంకములు వచ్చినను **"ప్రాకారములు పడగొట్టువాడు వారికి ముందుగాపోవును...."** (మీకా 2:13) అని ప్రభువును విశ్వసించి తాను తీసుకొనిన పనిలో విజయమును పొందుకొన్నారు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, మీ యొక్క లక్ష్యము వైపు మీరు ప్రయాణించునప్పుడు అందులో పలు ఆటంకములు ఖచ్చితంగా వస్తుంది. కాని మీ యొక్క ఆలోచన, చర్య అంతయు మీ యొక్క లక్ష్యము వైపు ఉండునట్లయితే, మీరు ఖచ్చితంగా అందులో విజయమును చూచెదరు. విజయము వైపు వెళ్లునప్పుడు ఆటంకములు సహజముగానే వచ్చును, దానిని తలంచుకొని సొమ్మసిల్లుటకు, కలతకు స్థానమివ్వకుండా మీ యొక్క మనస్సును ధృఢపరచి మిమ్మల్ని ఆహ్వానించినవారును, ఎన్నుకొనినవారును అయినటువంటి యేసయ్యాను విశ్వసించండి. ఆయన మీ జీవితములో ఉండు అన్ని ఆటంకములను విరిచివేసి మీరు పొందుకొనవలసినటువంటి లక్ష్యమును పొందుకొనుటకు సహాయము చేయును.**



# God who destroys Barriers!

# ఆటంకములను నిర్మూలముచేయు దేవుడు!

**"ప్రాకారములు పడగొట్టువాడు వారికి ముందుగాపోవును, వారు గుమ్మమును పడగొట్టి దాని ద్వారా దాటిపోవుదురు, వారి రాజు వారికి ముందుగా నడుచును, యెహోవా వారికి నాయకుడుగా ఉండును." (మీకా 2:13)**



అనేకుల జీవితములో, 'వ్యాపారములో, వివాహవిషయములో, ఉద్యోగములో, గర్భఫలము, పదోన్నతి, చదువులో, ఆత్మీయ జీవితములో, పరిచర్య విషయములో అని దేనిని తీసుకొన్నను ఆటంకము కలుగుచున్నది, కార్యము సఫలము కాకుండ అగుచున్నది, అని సమస్యతో, దుఃఖముతో, వేదనతో ఉండే ప్రజలు మాత్రమే నేడు అనేకులు.

మీ జీవితములో కూడ నేడు ఇటువంటి ఒక ఆటంకము ఉండవచ్చును. కాని ప్రభువు మిమ్మల్ని చూసి చెప్పుచున్నాడు, "నా కుమారుడా(ర్తె), నేను ఆటంకములు తొలగించే ప్రభువును. ఇంతవరకు ఉండిన అన్ని ఆటంకములు మారబోవుచున్నది. ఇంతవరకు ఆటంకపరచబడిన విషయములో అన్ని మారి, మీ యొక్క విషయములన్నిటిలో సఫలముగా మారును అని ప్రభువు వాగ్దానము చేయుచున్నాడు. ఆటంకములను తొలగించి వేసే ప్రభువు మీకు ముందు నడిచిపోవును.

పరిచర్య కొరకు మీకు మధ్యలోనికి రావలెను, మిమ్మల్ని ముఖాముఖిగా కలుసుకొనవలెను అని ప్రయాసపడ్డాను. కాని సాతాను



మమ్మల్ని ఆటంకపరచాడు అని పౌలు చెప్పుచున్నాడు.

**"కాబట్టి మేము మీయొద్దకు రావలెనని యుంటిమి; పౌలను నేను పలుమార్లు రావలెనని యుంటిని గాని సాతాను మమ్మును అభ్యంతరపరచెను."** (1 థెస్స. 2:18). పౌలు ఆ పట్టణమునకు వెళ్ళి పరిచర్య చేయకుండునట్లు సాతాను అభ్యంతరపరచాడు. నాకు ప్రియమైనవారలారా, సాతాను ద్వారా ఎల్లప్పుడు అభ్యంతరపరచుటకు అగునా? కాదు. ఒక సారి అభ్యంతరపరచినట్లయితే ఇంకొ సారి ప్రభువు అభ్యంతరములను నిర్మూలము చేసి మార్గములను సిద్ధపరచును.

**"సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనులలో ఫలము పొందినట్లు మీలోకూడ ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీ యొద్దకు రానుద్దేశించితిని; గాని యిదివరకు ఆటంకపరచబడితిని; ఇది మీకు తెలియకుండుట నా కిష్టములేదు"** (రోమా 1:13). రోమా నగరములోనికి వెళ్లి పరిచర్య చేయుటకు పౌలులో కోరిక ఉండినది. కాని

దానికొరకు ప్రయాసపడి కూడ అది సఫలము కాలేదు. అదే రోమా నగరమునకు ప్రభువు. పౌలును తీసుకొని వెళ్లి, అక్కడ పరిచర్య చేయనిచ్చారు. అక్కడే పౌలు హతసాక్షిగా మరణించారు. ప్రభువు తగిన సమయము వచ్చినప్పుడు మార్గమును తెరచి పౌలును తీసుకొని వెళ్లారు.

నేడు సాతాను మీకు అటంకమును కలిగించవచ్చును, కాని ప్రభువు అనుమతించకుండా వాని ద్వారా మీకు ఆటంకమును తీసుకొని వచ్చుటకు కుదరదు. సాతాను మీకు ఆటంకమును తీసుకొని వచ్చుటకు ప్రయత్నించినను, ప్రయత్నించిన వాని ద్వారా పూర్తిగా ఆటంకము కలిగించుటకు కుదరదు. కొన్ని సందర్భములలో తాత్కాలికము ఆటంకము కలుగవచ్చును. కాని ఆ ఆటంకమును దేవుడు మార్చి మీకు మార్గములను ఏర్పరచును.

ఒక సహోదరికి సాతాను 4 సార్లు గర్భస్రావమును కలిగించి, గర్భపు ఆశీర్వాదమును ఆటంకపరస్తూనే ఉన్నాడు. పరిశుద్ధాత్ముడు సాతాను యొక్క ప్రణాళికను వారికి తెలియజేసి, దానికొరకు ప్రార్థించునప్పుడు ఆ ఆత్మ తొలగి పోయినది. ఆటంకమును తొలగించి, గర్భపు ఆశీర్వాదమును అనుగ్రహించి వారిని సంతోషపరచెను. ఎల్లప్పుడు సాతాను ఆటంకములను కలిగించలేడు. దేవుడు ఆ ఆటంకములను నశింపజేసి పారవేయును. సాతాను తీసుకొని రాగలిగిన ఆటంకములను మార్చి మీకు కార్యములను సఫలము చేయును. వృత్తి కార్యములను సఫలము చేయును. ఉద్యోగ విషయములో సఫలము చేయును. వివాహ విషయమును సఫలము చేయును.



దేవుడు కొన్ని విషయములను చేయుటకు లస్యముచేయును.

కాని ప్రభువు చేయతలచినది ఏదియు నిష్ఫలము కానేరదు. ప్రభువు ఒక విషయమును ఆలస్యము చేయుచున్నాడు అని ఎరిగియున్నట్లయితే ప్రభువుకు స్తోత్రము చెల్లించండి. నా యొక్క పదోన్నతి ఆటంకపరచబడినందుకు స్తోత్రం. నా యొక్క వివాహము ఆటంకపరచబడినందుకు స్తోత్రము. నాకు రావలసిన మంచి ఆటంకపరచబడినందుకు స్తోత్రము. మీకు తెలియకుండా నా యొక్క జీవితములో ఏదియు రాదు అని స్తుతించి చూడండి. ఆటంకములు మారి వేయును. సాతాను ద్వారా ఆటంకము కలిగినట్లయితే, ఉపవాసముతో వాడిని ఎదిరించి ప్రార్థన చేయండి. అప్పుడు వానియొక్క శక్తులు నుజ్జునుజ్జయిపోవును.

మీకు ఏమి ఆటంకము? ఎందువలన ఈ ఆటంకము? ఎందుకు కార్యములు సఫలము కాలేదు? ఎందుకు ఈ ఆటంకము వచ్చుచున్నది? ఎందుకు పిల్లల విషయములో ఈ శుభకార్యము ఆటంకపరచబడుచున్నది? గర్భపు ఆశీర్వాదము ఎందుకు ఆటంకపరచబడుచున్నది? అని దేవుని యొక్క సన్నిధిలో వేచియుండి ప్రార్థించునప్పుడు, ప్రభువు ఆటంకములను మార్చి విషయములను సఫలము చేయును.

**ప్రియమైన యవ్వనస్థులారా! నేడు మీరు ఆటంకములను చూచి తడబడియుండవచ్చును. వ్యాపారములో, వృత్తిలో, చదువులో ఆటంకముగా ఉండుచున్నదే అని కలతతో నిలబడవచ్చును. మనకు ఒక దేవుడు ఉన్నారు; అతడే ఆటంకములను మార్చు దేవుడు. ఆటంకములను మార్చి మార్గములను సిద్ధపరచు దేవుడు. ఆటంకములను కార్యములను సఫలము చేయు దేవుడు. నా కుమారుడా(ర్తె), నేను ఆటంకములను మార్చి నీ కొరకు విషయములను సఫలము చేసేదను; మార్గములేని స్థలములో నీ కొరకు మార్గములను సిద్ధపరచెదను. నీవు భయపడకుము అని ప్రభువు నీతో చెప్పుచున్నాడు. ఆయనను నమ్మి ముందుకు కొనసాగండి విజయము నిశ్చయము!**

# TECH - 4
# చరవాణిని నియంత్రించు!




**యవ్వనస్థుల ప్రపంచం శ్రోతలకు యేసు క్రీస్తుయొక్క మధురమైన నామములో ప్రియమైన శుభములు. చరవాణిని నియంత్రించు అనబడే ఈ యొక్క శీర్షిక ద్వారా ఇంకా మీరు సరికొత్త విషయములను మీరు నేర్చుకొనుచున్నారు అని ప్రభువునందు విశ్వసించుచున్నాను.**

గడచిన నెల Cloud Storage అనగా ఏమి అనే దానిని గురించి, Google Notes గురించి తెలుసుకున్నాము. ఈ నెల కూడ Cloud Storageను వినియోగం ద్వారా ఇంకా ఏమేమి విషయములు చేయవచ్చును అనేదానిని తెలుసుకొనబోవుచ్చును.

సాధారణముగా తొందర తొందరగా కొన్ని పనులు మనము చేయునప్పుదు మాటిమాటికి మనకు కలిగే మతిమరుపు ఏమెమి. పెద్ద మొత్తములో పనిభారము నిమిత్తముగా లేదా ఎక్కువ చదువుట ద్వారా కొన్ని ముఖ్యమైన విషయములు మనము మరిచిపోవుచున్నాము.

మీలో కొందరు కళాశాలలో చదువవచ్చును లేదా ఏదైన గణనయంత్రము సంబంధించిన సంస్థలో ఉద్యోగమును చేయవచ్చును. అటువంటి పరిస్థితిలో సంస్థలో లేదా కళాశాలలో చదువు సంబంధించినదిగానో, ఉద్యోగమునకు సంబంధించినదిగానో గల ముఖ్యమైన పనులలో MICROSOFT WORD లేదా MICROSOFT EXCEL వంటి వాటిలో TYPE చేసి ఉంచుకుంటాము.



కొన్ని అత్యవసర పరిస్థితులలో ఒక స్థలములో మనము సేకరించిన సమాచారములు వేరే స్థలములో వినియోగించుకోలేము. ఉదాహరణకు కార్యాలయములో ఏదైన ఒక సమాచారమును WORD FILE గానో లేదా POWER POINT SLIDE




గానో సేకరించిన తరువాత ఇంటికి వచ్చిన తరువాత అకస్మాత్తుగా ఏదైన జ్ఞాపకము వచ్చినను లేదా అందులో మార్పులు చేయవలసిన పరిస్థితులు వచ్చినను దానిని చేయుటకు తగిన అవకాశములు తక్కువగానే ఉంటుంది.

మధ్యలో ఆపివేసిన పనిని మరుసటి రోజే ప్రారంభించుటకు అవుతుంది. ఇటువంటి చిక్కులను తీర్చుటకొరకే CLOUD STORAGE సహకరించుచున్నది. GOOD DOCS అనబడే విధానము MICROSOFT బదులుగా సమాచారములను అక్షరాలుగా సేకరించి యుంచుటకు ఉపయోగపడుచున్నది. ఉత్తరములు, చదువుకొరకైన పాఠములు, కార్యాలయ సమాచారములు వంటివాటివి అందులో మనము TYPE చేసి ఉంచుకొనవచ్చును.

ఈ GOOGLE DOCS విధానమైనది మనము ఇచ్చే సమాచారములను అలాగే CLOUD STORAGEలో మనము MAIL ID ద్వారా సేకరించి ఉంచుతుంది. మనము ఏ స్థలములో ఉండినను మనయొక్క MAIL ID ఇస్తేనే అందులోనుండి సమాచారములను తీసుకొనవచ్చును. దీనిలాగనే MICROSOFT EXCELకి బదులుగా GOOGLE SHEETS, MICROSOFT POWER POINTకు బదులుగా GOOGLE SLIDES అని ఇలా CLOUD STORAGE ద్వారా సులభంగా ఉచితంగా వినియోగించుటకు అవుతుంది.

(సూచన: MICROSOFT అంతర్జాలములో CLOUD STORAGE కలదు. కాని అందుకుగాని నెలవారి చందా చెల్లించినట్లయితే మాత్రమే వినియోగించగలము. గూగుల్ నందు 1GB STORAGE వరకు ఇది ఉచితం). దీని ద్వారా ఉద్యోగము కొరకైన లేదా చదువుటకొరకైన ఆటంకములు

తొలగి క్రొత్త మార్గములు ఏర్పడును.

ప్రియమైన యవ్వనస్థులారా మీ యొక్క జీవితములోను కొన్ని పనులలో కొన్ని విషయములు చేయుటకు మాటిమాటికి ఆటంకములు కలుగవచ్చును. మతి మరుపు నిమిత్తముగా మ్రొక్కుబడులు నెరవేర్చలేకపోవుటయో లేదా నిర్ణయములో ధృఢముగా నిలిచియుండలేకనో ఉండవచ్చును. అటువంటి పరిస్థితిలో మీకు అతీతమైన సహాయము మీకు ఖచ్చితముగా అవసరము. మనయొక్క పరిశుద్ధ గ్రంథములో కూడ "మనుష్యుల సహాయము వ్యర్థము. శత్రువులను జయించుటకు నీవు మాకు సహాయము దయ చేయుము." అని దావీదు చెప్పుచున్నారు (కీర్తనలు 108:12). శ్రమకరమైన పరిస్థితులలో మనుష్యుల యొక్క సహాయము






వ్యర్థము. ప్రభువు మనకు సహాయము చేయుటకు శక్తిమంతుడు. ప్రభువు మనకు ఎలా సహాయము చేయును అనే ప్రశ్న మీకు కలుగవచ్చును కదా? పరిశుద్ధాత్ముడు ద్వారా మనకు సహాయము చేయును. "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహాను 16:13). మీకు అవసరమైన సలహాను ఆదరణను తగిన సమయమునందు పరిశుద్ధాత్ముడే ఇచ్చి మిమ్ములను నడిపించును. కాబట్టి అన్ని పరిస్థితులలోను పరిశుద్ధాత్ముడిని ఆనుకొని యుండుటకు ప్రయత్నించండి. ప్రభువు యొక్క ఆశీర్వాదమును సులభంగా పొందుకొనండి.

OK FRIENDS ఇంకా వచ్చే tech శీర్షికలో మిమ్మల్ని కలుసుకుంటాను. అంతవరకు దేవుని కృప మీతో కూడ ఉండునుగాక.

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**



# ముగింపు లేని ప్రయాణం

ప్రియమైన యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు. ఈ లోకములో మనుష్యులుగ పుట్టిన ప్రతి ఒక్కరిలోను ప్రత్యేక సామర్థ్యం కలదు. ఆ సామర్థ్యమును తమలోనే దాచియుంచకుండ దానిని ప్రతిరోజు మెరుపరుచుకుంటూ ఉండవలెను. మన యొక్క సామర్థ్యమును ఈ లోకములో చూపించుటకు పోరాడవలెను. పోరాటములలో విజయమును సాధించినవారే సాధకులు. అలా తన జీవితములో పోరాడి తమ జీవితములో విజయ పతాకమును ఎగురవేసిన సాధకులయొక్క జీవిత ప్రయాణం మీ ముందుకు.

1968వ సంవత్సరము నీయు జార్జియస్ రెటికోన్‌చిస్ (Reticonschsis) అనబడే అరుదైన కంటి రోగముతో జన్మించినవారు Erik Weihenmayer. ఇతను 15 నెలల బిడ్డగా ఉన్నప్పుడే బయటపడిన ఈ రోగము క్లికోమాగా మారి, ఇతని యొక్క 13వ వయస్సులో ఇతనిని పూర్తిగా అంధునిగా మార్చినది. అందుడైనప్పటికిని Braille పద్ధతిని నేర్చుకొనుటకు ముందుకు రాలేదు. పాఠశాలలో చదువుచున్నప్పుడు ఇతను మళ్ళయుద్ధములో మిక్కిలి ఇష్టము కలిగి అందులో శిక్షణ పొందుకొని పైస్థాయి పాఠశాలలో మిక్కిలి పెద్ద మల్లయుద్ధ వీరునిగా మారి అయన యొక్క జట్టుకు



నాయకత్వం వహించారు. దీనికి మధ్యలో తన యొక్క తల్లిగారిని కోల్పోయి మిక్కిలి సొమ్మసిల్లిపోయారు.

తరువాత తన తండ్రిగారి యొక్క మార్గదర్శకత్వము చొప్పున పర్వతమును అధిరోహించుటకు పూనుకున్నారు. తన యొక్క చేతులు మరియు కాళ్లను ఉపయోగించి, పర్వతములలోగల రంధ్రములను తెలుసుకొన్నారు. దీనితోనే ఆపివేయకుండా Phoenix Country Day School-లో పాక్షిక సమయ అధ్యాపకునిగా మళ్ళయుద్ధ శిక్షణనిచ్చుటలోను పనిచేశారు.




దీనితోపాటు ఆయన యొక్క ప్రయాణం ముగిసిపోలేదు. తదుపరి భాగముగా పెద్ద ప్రయత్నములో పాల్గొని, తనయొక్క కొండ ఎక్కు ప్రయాణమును కొనసాగించారు. వీహెన్‌మేయర్ యొక్క మొదటి పెద్ద పర్వతము DENALI అవుతుంది. మే 25, 2001 నాడు ఎవరెస్ట్ శిఖరము యొక్క శిఖరాన్ని అధిరోహించిన మొదటి అంధునిగా పేరును వీహెన్‌మేయర్ పొందుకున్నారు.

సెప్టెంబర్ 2002లో 7 దశలలో 7 ఉన్నత శిఖరములను అధిరోహించిన మొదటి అంధుడు అని రికార్డు నెలకొల్పాడు. 2004వ సంవత్సరములో ఆరుగురు అంధులైన టిబెటీయులతో కలిసి ఎవరెస్ట్ ఉత్తర దిక్కున 21,500 అడుగుల ఎత్తుకు ఎక్కారు. 2008వ సంవత్సరములో, ఆస్ట్రేలియా యొక్క ఎత్తైన కార్స్టెన్స్ పిరమిడును అధిరోహించారు.

ఈ సాధనకొరకు, ఆయన టైమ్ మ్యాగజైన్ ప్రధాన వార్తలో ప్రచురించబడ్డారు. ఎరిక్ వీహెన్‌మేయర్ అంధుడైనప్పటికిని అథ్లెట్, సాహసవంతుడు, రచయిత, పరిశోధకుడు మరియు ప్రేరేపించే వక్త వంటి పలు పేర్లను పొందుకొనియున్నారు.



“చూపును కోల్పోయినందువలన తన ద్వారా సాధించుటకు కాలేదు” అని ఎరిక్ తన యొక్క సామర్థ్యమును తనలోనే దాచియుంచుకొనలేదు. తనకు ముందుగా ఉండిన పరిస్థితులు అన్ని తనకు వ్యతిరేకముగా ఉండినను, వాటితో పోరాడి విజయమును పొందుకొన్నారు.

దీనిని చదువుచున్నటువంటి యవ్వన సాధకులారా! పోరాటము మరియు లోపాలు లేని జీవితము ఇక్కడ ఎవ్వరికి లేదు. లోపాలనే తలచుకుంటుంటే సాధించుటకు కుదరదు. కాబట్టి పోరాటములు మరియు లోపాలను ఒక పక్కన ఉంచి ముగింపులేని విజయ ప్రయాణమును కొనసాగించండి.

## పాఠశాలకు వెళ్లే చిన్నారులకు!




### దగ్గరలో ఉండే పాఠశాలను ఎన్నుకొనండి

దూరములో ఉన్న పాఠశాలను ఎన్నుకొనకుండా, సాధ్యమైనంతవరకు ఇంటికి దగ్గరలో గల పాఠశాలలను ఎన్నుకొనండి.

### గమనించండి

పాఠశాల వాహనము సక్రమముగా నిర్వహించబడుచున్నదా, తరగతి గదిలో విశాలమైన గాలి సౌకర్యము కలదా, లఘుశంఖశాల శుభ్రముగా ఉన్నదా, మిద్దె మెట్లు విశాలముగా ఉన్నదా, పాఠశాల నిర్మించిన ప్రాంతములో స్పీడ్ బ్రేకర్ నిర్మించబడియున్నదా.... ఇటువంటి విషయములను గమనించండి.

### పిల్లలతో మాట్లాడండి

ప్రతిరోజు పిల్లలతో మనసువిప్పి అరగంట సేపైన సంభాషించండి. అనగా, బిడ్డ బహిరంగముగా మీ వద్ద మాట్లాడుటకు తగిన వాతావరణమును కల్పించండి.

### బిడ్డ యొక్క ఏడుపుకి విలువనివ్వండి

బిడ్డ పాఠశాలకు వెళ్లుటకు తృణీకరిస్తేనే, ఏడ్చినట్లయితే విచారించండి. దానికి వెయ్యి కారణములు ఉండవచ్చును. బిడ్డ యొక్క అవసరతలను అడిగి తెలుసుకొని సమస్యలను తీర్చండి. మానసిక ఒత్తిడితో పిల్లలు వెళ్లే పాఠశాల భద్రతకలిగినదా అనేదానిని గ్రహించండి.

# ప్రార్థించే హస్తముతో

1 ఇండియాలో 79.9 మిల్లియన్ పురుషులు మధ్యపానము సేవించుచున్నట్లు పరిశోధనలు చెప్పుచున్నవి. మధ్యపానము సేవించుట నిషేధించబడుటకు ప్రార్థించండి.

2 యవ్వన ప్రాయంలో (15-39 వయస్సు) మధ్యపానము సేవించుట 5.24 శాతం హెచ్చించబడియున్నది. యవ్వన సంతతివారు ఈ త్రాగుడు అలవాటును వదిలి బయటికి వచ్చునట్లు ప్రార్థించండి.

3 లాన్‌సెట్ పరిశోధన ప్రకారము 15-39 వయస్సుకు సంబంధించిన 5.39 మిలియన్ ఇండియా మహిళలు మధ్యపానము సేవించుచున్నారు. మన దేశములో యవ్వన ప్రాయపు స్త్రీలు దీనినుండి విడుదల పొందుకొనునట్లు ప్రార్థించండి.

4 ఇండియా మొత్తము సుమారు 16 కోట్లమంది మధ్యపానము సేవించు అలవాటు కలిగినవారుగా ఉన్నారు. మధ్యపానము లేని దేశముగా మారుటకు ప్రార్థించండి.

5 మధ్యపానపు అలవాటు వల్ల ప్రభావితమైన కుటుంబములలో సంతోషము, సమాధానము కలుగునట్లు ప్రార్థించండి.

6 వాయు కాలుష్యము ఇండియాలో సంవత్సరమునకు 21 లక్షల మంది మరణించుచున్నారు. వాయు కాలుష్యము మన దేశమును వదిలి పూర్తిగా తొలగిపోవునట్లు ప్రార్థించండి.

7 ప్రపంచంలో ఎక్కువ కాలుష్యము కలిగిన 30 నగరములలో 22 నగరములు ఇండియాలో ఉన్నవి. ఈ 22 నగరములు శుద్ధీకరించబడునట్లు ప్రార్థించండి.

8 గాలి కాలుష్యమైతే ఊపిరితిత్తులు దుష్ప్రభావములు ఎక్కువై మరణములు సంభవించకుండునట్లు దేవుడు కాపాడునట్లు ప్రార్థించండి.

9 గాలి కాలుష్యమైతే వర్షాపాతములో ఆలస్యము, ఉష్ణోగ్రత హెచ్చుదల కలిగి వాతావరణం మార్పు కలుగుట అడ్డగించబడుటకు ప్రార్థించండి.

10 గాలి కాలుష్యమును అడ్డగించబడి ఇండియా దేశ ప్రజలు మంచి ఆరోగ్యముతో గాలిని పీల్చుకొనుటకు ప్రభుత్వము చర్యలు చేపట్టునట్లు ప్రార్థించండి.


11 జూన్ మొదలుకొని పాఠశాలకు వెళ్లబోయే విద్యార్థులయొక్క భద్రతకొరకు ప్రార్థించండి.

12 చిన్న పిల్లలు మీద దేవుని పాలన, దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించండి.

13 విద్యార్థినీ-విద్యార్థులు పాఠశాలకు వెళ్లే వాహనములు మీద యేసయ్య యొక్క రక్తమును ప్రోక్షించి ప్రార్థించండి.

14 ఏ పిల్లలకైనను విపత్తులు, ఎటువంటి ఆపదలు కలుగకుండ దేవుడు కాపాడు కొనునట్లు ప్రార్థించండి.

15 పాఠశాల యొక్క విద్యార్థులకు మంచి వాతావరణ పరిస్థితులు కలుగునట్లు, వారు చదువులో అత్యుత్తమముగ వర్ధిల్లునట్లు ప్రార్థించండి.





16 చదువుకొనుటకు వసతులు లేకుండా చదువును మధ్యలోనే ఆపివేయుటకు తలంచు విద్యార్థులకు ప్రభుత్వము వసతులు అవకాశములు ఏర్పరచి ఇచ్చునట్లు ప్రార్థించండి.

17 ఎటువంటి మరణ సంఘటనలో, ఆత్మహత్యలో విద్యార్థుల మధ్యలో కలుగకుండునట్లు దేవుడు కాపాడుకొనునట్లు ప్రార్థించండి.

18 18. పరిశుద్ధ సంఘములు దేవుని కొరకు లేచునట్లు, తీవ్రముగా పనిచేయుటకు ప్రార్థించండి.



19 పరిశుద్ధ సంఘముల మీద పరిశుద్ధ దేవుని యొక్క శక్తి కుమ్మరింపబడుటకు ప్రార్థించండి.

20 పరిశుద్ధ సంఘములలో ఏకమనస్సు ఆత్మ కుమ్మరింపబడుటకును, విశ్వాసులు విశ్వాసములో బలపరచబడుటకును ప్రార్థించండి.

21 ఇండియా దేశములో పాపమునకు బానిసయైయున్న యవ్వనస్థులు రక్షించబడుటకు ప్రార్థించండి.

22 యవ్వనస్థులను పాపములో బానిసగా చేయు మోసకరమైన క్రియలు బంధించబడునట్లు ప్రార్థించండి.

23 ఇండియా దేశములో జరిగే హత్యలు, విపత్తులు మరియు ఆత్మహత్యల ద్వారా కలిగే రక్తము చిందించుట అడ్డగించబడునట్లు ప్రార్థించండి.

24 ఇండియా దేశము యొక్క ఆర్థిక వ్యవస్థలో ఆశీర్వాదము కలుగునట్లు ప్రార్థించండి.

25 ఇండియా దేశములో గల బీద-దీన ప్రజల యొక్క జీవనాధారము ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.

26 ఇండియా దేశములో అశ్లీల చిత్రములకు బానిసగా వుండే ప్రజలు విడుదల పొందుకొనునట్లు, రక్షించబడునట్లు ప్రార్థించండి.

27 ఇండియా దేశము అన్ని రకాలైన తీవ్రవాదుల తాకిడి నుంచి కాపాడబడునట్లు ప్రార్థించండి.

28 పాఠశాల మరియు కళాశాల బాలిక విద్యార్థులకు వ్యతిరేకముగా జరిగే లైంగిక దాడులు అడ్డగించబడునట్లు ప్రార్థించండి.

29 ఇండియాలో ఎక్కువగుచున్న అత్యవసర వస్తువుల యొక్క ధరలు హెచ్చుదల తగ్గించబడునట్లు ప్రార్థించండి.

30 ఇండియా దేశములో గల అన్ని వ్యవసాయ పొలాలు ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.



# భావాలు
# DEPRESSION

యవ్వనస్థులైన మనము నేడు మిక్కిలి పోటి కలిగిన ప్రపంచంలో (Competitive World) జీవించుచున్నాము. ప్రతి రోజు ఎదుర్కొనుటకు పలు సవాళ్లు మన ముందు ఉండుట నిజమే. దీని ఆధారంగా మన భావాలను మనము పలురకాలుగా వ్యక్తీకరిస్తున్నాము. దానిలోను ప్రత్యేకించి, భయము – ఒంటరితనము – కోపము – ద్వేషము – మానసిక ఒత్తిడి వంటి వ్యతిరేకమైన భావాలను అనుభవించేవారుగా ఉండినట్లయితే ఈ భాగము మీ కొరకే!

## "మానసిక ఒత్తిడి" – DEPRESSION



ఈ అధునాతన ప్రపంచములో మనము ఎక్కువగా వినే మాటలలో కొన్ని, "I AM IN DEPRESSION". 'నాకు మిక్కిలి మానసిక ఒత్తిడి' అని చెప్పే యవ్వనస్థులే అధికము. మానసిక ఒత్తిడియైనటువంటి ఈ భావాలను నియంత్రించవచ్చును! ప్రస్తుత కాలములో చిన్నారులు, యవ్వనస్థులు, కుటుంబపెద్దలు, వివాహము కాని వారు మరియు దేవుని సేవకులు కూడ ఈ మానసిక ఒత్తిడితో ప్రభావితమైయున్నారు.

## మానసిక ఒత్తిడి కొరకైన కారణము:

**ఇటువంటి మానసిక ఒత్తిడి కలుగుటకు ప్రాథమిక కారణనం "ఏమార్పు".**

* కొందరు, తాను ఎదురుచూడని విషయములు తలచుకున్న సమయము లోపల జరుగనందువలన ఏమార్పు నొంది మానసికంగా సొమ్మసిల్లిపోవుచున్నారు.
* కొందరు, తాను ప్రేమించే వ్యక్తుల వ్యతిరేక చర్యలకు పాల్పడునప్పుడు ఏమార్పునొంది మానసికంగా సొమ్మసిల్లిపోవుచున్నారు.

ఇటువంటి చెల్లాచెదురైన ఎదురుచూపులు ఒకరిని ఏమార్పులోనికి నడిపించుకొనివెళ్లుచున్నవి. ఇదే మానసిక ఒత్తిడి కలుగుటకు ప్రధాన కారణముగా ఉన్నది.

## లేఖనములో మానసిక ఒత్తిడిని నియంత్రించిన వ్యక్తి:

ప్రార్థించే క్రైస్తవుని కొన్ని సందర్భములలో మానసిక సొమ్మసిల్లుట సాధారణమే! అందులోను, దానిని నియంత్రించుట దానినుంచి వెలుపలికి వచ్చుటే దేవుని పిల్లలయొక్క ప్రత్యేకతగ ఎంచబడుచున్నది. ఇటువంటి మానసిక సొమ్మసిల్లును నియంత్రించి విజయమును పొందినవారే "నెహెమ్యా".

కారణం, నెహెమ్యా రోజులలో ఆయన ప్రాకారమును కట్టుచున్నప్పుడు ఆయనకు మానసిక సొమ్మసిల్లు కలుగజేసే పలు విషయములు జరుగుతూనే ఉన్నవి. నిస్వార్థముగా ఇశ్రాయేలీయులకు సహాయము చేయుటకు వచ్చిన ఇతనికి, యెరూషలేముకు వచ్చినదే ఏమార్పు కలిగినది! సన్బల్లట్టు, టోబియా అనబడే ఇద్దరి ద్వారా కలిగిన సమస్య మరియు ఇశ్రాయేలీయులలో తీర్చబడవలసిన



సమస్యలు అని పలు ఇక్కట్లను దాటుకొని మానసికంగా సొమ్మసిల్లుటకు ఆయనకు పలు కారణములు ఉండినది కూడ, ఆయన వాటిని సంభాళించుకొని, ఎదుర్కొని, యెరూషలేముక్క ప్రాకారమును 52 రోజులలో నిర్మించినది మాత్రమే కాకుండా, సమస్త ఇశ్రాయేలు ప్రజలను ఆది ప్రేమ వైపుగా త్రిప్పారు ఇతను ఈ మానసిక సొమ్మసిల్లును జ్ఞానముతో నియంత్రించుటకు ముఖ్యమైన రహస్యముగా ఎంచబడుచున్నది, నెహెమ్యా 8:10-లో చెప్పినట్లుగా, "యెహోవాయందు ఆనందించుటవలన మీరు బల మొందుదురు".

### అవును! మానసిక సొమ్మసిల్లుటకు ఒకే పరిష్కారము – "మానసిక ఆనందము"

ఏమార్పులను ఎదుర్కొనే పరిస్థితులలో ప్రభువునందు ఆనందముతో ఉండి చూడండి. మీలో విషయము ఖచ్చితముగా మార్పుతో ముగియును.

విరిచివేయబడిన సమయములలో నేను ఎలా మానసిక ఆనందముతో ఉండుటకు అవుతుంది అని తలంచుచున్నారా?

దానికి పరిశుద్ధాత్ముని సహకారము అవసరము. ఎలాగంటే, మానసిక సొమ్మసిల్లుట కలిగే సమయములలో మాత్రమే మనలో అనేకులు లేఖనము చదువుట, ప్రార్థించుట అని దేవునితో గల సంబంధమును త్రుంచివేయుచున్నాము. ఇది సాతాను యొక్క తంత్రము!

ఇటువంటి పరిస్థితులలో పరిశుద్ధాత్ముని సహకారముతో మానసిక సొమ్మసిల్లుటనుంచి వెలుపలికి వచ్చుటకు ప్రయత్నించవలెను. లేదంటే ఒంటరితనముతో వాడి, చింతించి, తినకుండా ఆరోగ్యమును పాడుచేసుకొనుటయా అని నిర్ణయించుకొనుట అన్నది మన చేతులలోనే ఉన్నది.

## యవ్వనస్థుడా! నీ నిర్ణయము ఏమి?


* నీ కన్నీళ్లచేత నీ యొక్క మొఱ్ఱ ఆలకించబడవచ్చును! (2 రాజులు. 20:5)
* కాని, ప్రభువు వద్ద నీవు మానసిక ఆనందముతో ఉండునప్పుడు, నీ హృదయములోని వాంచలను కూడ నీకు నెరవేర్చును. (కీర్తనలు 37:4).

### మానసిక ఒత్తిడిని ఎదుర్కొనుటకు కొన్ని లేఖన వాక్యములు:

* నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును వారి శ్రమలన్నిటిలోనుండి వారిని విడిపించును. (కీర్తనలు 34:17).
* నా ప్రాణము నిన్ను అంటి వెంబడించుచున్నది నీ కుడిచేయి నన్ను ఆనుకొనుచున్నది. (కీర్తనలు 63:8).
* నిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. (ఫిలిప్పీ. 4:6).

**ప్రియమైన యవ్వనస్థులారా! మానసికంగా సొమ్మసిల్లి పోయే సమయములలో ప్రార్థించుటకు కాని పరిస్థితిలో మిమ్ములను మీరే ఒంటరిగా చేసుకొనకుండా, ప్రార్థించే ఐక్యపరచుకొనండి, లేదా మరొకరి వద్ద ప్రార్థన సహాయమును కోరండి. గుర్తుంచుకొనుటకు! మానసిక సొమ్మసిల్లుటతో నీ రోజులను గడుపుటకు ప్రభువు నిన్ను ఎన్నుకొనలేదు. నీవు ఉన్నతమైన ప్రణాళికకొరకు వేరుచేయబడిన ఉజ్జీవ సంతతి అన్నదానిని మరచిపోవద్దు!**

# వీరముకలిగిన తిమోతి






Hi friends, వీరముకలిగిన తిమోతి అనబడే ఈ శీర్షికలో మరలా మిమ్ములను కలుసుకొనుట నాకు మిక్కిలి సంతోషము! ఈ శీర్షిక మీకు మిక్కిలి ఉపయోగకరముగా ఉన్నది అని విశ్వసించుచున్నాను. ఇంతవరకు మనము ఈ శీర్షికలో తిమోతి యొక్క చిన్ననాటి ప్రాయము, పరిచర్య ఆహ్వానము, యవ్వనస్థుడైన తిమోతి పరిచర్యలో ఎదుర్కొనే పరిస్థితి, వంటి పలు విషయములు చూశాము. గడచిన నెల శీర్షికలో, పౌలుతో తిమోతి కూడ ఆయన యొక్క బృందమువారు సువార్తను ప్రకటించునప్పుడు ఆందోళనకారుల ద్వారా కలిగిన సమస్య, తిమోతికి వ్యతిరేకతలను సరిదిద్దు మానసిక బలమును, దృఢమైన విశ్వాసమును ఇచ్చినది అని చూశాము.

మనలో ప్రతిఒక్కరికి వ్యక్తిగత బాధ్యతలును మనము చేయవలసిన బాధ్యతలును కలవు. మనము వాటిని సక్రమముగా, సరైన సమయములో, చక్కగా, సరిగ్గా చేయుచున్నామా?

ఏమండి! అకస్మాత్తుగా Responsibilityని గురించి చెప్తున్నాను అని తలంచుచున్నారా? మనము ఈ నెల తిమోతికి అనుగ్రహించబడిన మొదటి బాధ్యతను గురించి చూడబోవుచున్నాము. రండి శీర్షికలోనికి వెళ్లుదాము.

## తిమోతికి ఇవ్వబడిన మొదటి బాధ్యత:

యూదుల వలన కలిగే కలహము నిమిత్తముగా పౌలును, ఇతరులును రాత్రికి రాత్రే థెస్సలోనీకయుల పట్టణములోనికి బయలు దేరి రావలసియున్నది. అదిమాత్రము కాకుండా థెస్సలోనిక పట్టణమునకు చెందిన యూదులు పెరోయకువచ్చి కలహము ప్రారంభించి వేశారు. ఇందువలన థెస్సలోనికయుల పట్టణములో ఉండిన విశ్వాసుల పరిస్థితి ఎలా ఉన్నది అని పౌలు అపొస్తలుడు తెలుసుకొనుటకు ఆతృత కలిగియుండెను. ఆ పని కొరకు సిలాను లేదా మిక్కిలి యవ్వనస్థుడైన తిమోతిని ఆయన ఎన్నుకొన్నారు. ఆ కలహకారులవద్ద పంపు స్థాయికి పౌలుకు తిమోతి మీద నమ్మకము ఉండెను. ఆయన యొక్క నమ్మకము వ్యర్థము కాకుండునట్లు ప్రభువు తోడుతో ఇచ్చిన పనిని చక్కగా చేసి ముగించి




వేశారు తిమోతి. కలహము జరిగిన థెస్సలోనికయుల పట్టణమునకు వెళ్లి. ఈ ఉపద్రవములచేత వారు సొమ్మసిల్లి పోకుండ బుద్ధి చెప్పి, విశ్వాసములో వారిని ధృఢపరచుటే తిమోతికి ఇవ్వబడిన మొదటి పని. (యీ శ్రమలవలన ఎవడును కదిలింపబడకుండునట్లు మిమ్మును స్థిరపరచుటకును, మీ విశ్వాసవిషయమై మిమ్మును హెచ్చరించుటకును, మన సహోదరుడును క్రీస్తు సువార్త విషయములో దేవుని పరిచారకుడునైన తిమోతిని పంపితిమి. 1 థెస్సలోనీకయులకు 3:2).

మొట్టమొదటిసారిగా ఒకే ఒక్కడిగా పరిచర్యకు వెళ్లే ఒక యవ్వనస్థుడికి ఇది ఒక మిక్కిలి పెద్ద బాధ్యతే కదా? ఇది అతని యొక్క వయస్సుకు మించిన విషయముగానే ఉండును. అతను కలుసుకొనుటకు వెళ్లిన సంఘములో అతని కన్నా వయస్సులో పెద్దవారు ఉంటారు. వారు తాను చెప్పుదానిని వింటారా? లేదా తాను వయస్సులో చిన్నవాడు అని చెప్పి అలాగే తట్టివేస్తారా అని దేనిని గురించి కొంచెం కూడ ఆలోచించకుండా ఇవ్వబడిన బాధ్యతను చేసి ముగించివేయుటకు ఉరికాడు తిమోతి.

థెస్సలోనీకయుల పట్టణమునకు వెళ్లి ఆ సంఘమువారిని విశ్వాసములో బలపరచాడు. ఆ సంఘములో విశ్వాసమును, ప్రేమను గురించిన సువార్తతో కొరింథీపట్టణమునకు వచ్చారు. ఈ సువార్త అపోస్తలుడైన పౌలు మిక్కిలి ఉత్సాహపరచినది. ఈ సువార్తకు ప్రత్యుత్తరముగా పౌలు కొరింథీ పట్టణమునుంచి థెస్సలోనీకయుల సంఘమువారి కొరకు మొదటి ఉత్తరమును వ్రాసి పంపారు ఈ థెసలోనికే మొదటి ఉత్తరమును వ్రాసి పంపారు. ఈ థెస్సలోనీకయులకు వ్రాసిన ఉత్తరమును తాను మాత్రమే వ్రాసినట్లుగా చెప్పకుండా తిమోతి, సీలా (1 థెస్స 1:1) వీరు ఇద్దరు పేర్లను చేర్చుకొని వారికి ప్రాముఖ్యతను ఇచ్చారు పౌలు. కొరింథీపట్టణములో ఇంకా బసచేయుచు ఈ ముగ్గురి పేరులో అపోస్తలుడైన పౌలు థెస్సలోనీకయులకు సంఘము వారికి తన రెండవ పత్రికను పంపారు (2 థెస్స 1:1).

ఆలోచించి చూడండి 20 వయస్సు గల యవ్వనస్థుడు ఒకేవ్యక్తిగా ఇంత పెద్ద బాధ్యతను తీసుకొని. దానిని చక్కగాను సులభముగాను చేసి ముగించినదానిని, దాని ఫలితమును మనము చూచుచున్నాము. తనకు ఇవ్వబడిన ఈ మొదటి బాధ్యతను తిమోతి చక్కగా చేసినందువలన అతనికి మరిన్ని బాధ్యతలు ఇవ్వబడియుండవచ్చును కదా? అతను సక్రమముగా చేసినందువలన పౌలు మాత్రమే కాదు, ప్రభువైన యేసు క్రీస్తుకి ఆయన మీద నమ్మకము ఎక్కువగును కదా?



సాధారణముగా బాధ్యతలను యవ్వనస్థులవద్ద ఇస్తారు. ఎందుకనగా వారు తెగింపు కలిగినవారు. ఉత్సాహముతో ఏ విషయములోనైన పాల్గొని. చురుకుగాను, లోతుగా ఆలోచించి తీసుకున్న పనిని సరిగ్గా చేసి ముగిస్తారు అన్నదానివలన దేనినైన నమ్మి యవ్వనస్థులవద్ద ఇస్తారు. ఎవరైతే తనకు ఇవ్వబడిన బాధ్యతలను సక్రమముగా చేస్తారో వారికే ఎక్కువ బాధ్యతలను, దానికి తగిన గౌరవమును లభించును. ఆ వ్యక్తి మీద మాత్రమే ఇతరులకు ఎక్కువ నమ్మకము కలుగును. ఆ నమ్మకముచేత వారు పలు హెచ్చుదలను తమ జీవితములో చూస్తారు. నిజాయితి కలిగిన మనుష్యుడు పరిపూర్ణ ఆశీర్వాదములను పొందుకొనును అని లేఖనము మనము చెప్పుచున్నది.

**మనకు కూడ కుమార్తె(రుడు), చదివే స్థలములో విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగము చేసే స్థలములో ఉద్యోగస్థుడు, సంఘములో విశ్వాసి, దేశములో పౌరుడు(రాలు) అని అనేక బాధ్యతలు కలవు. మనము వాటిని సరిగ్గా చేయుచున్నామా? వాటిని నెరవేర్చుటకు ప్రయత్నించుచున్నామా? లేదంటే వాటిని లేదా ఆటంకపరచుచున్నామా? ఆలోచించి చూద్దాం. ప్రభువు వద్ద ఆశీర్వాదములను హెచ్చుదలను అడిగే మనము, మనము ఇవ్వబడిన బాధ్యతలలో ఎలా ఉన్నాము అని వెనుతిరిగి చూచుటకు మరచిపోవుచున్నాము. ఏవో కొద్ది సమయములలో మనయొక్క ఓటమికి, మనము మనకు ఇవ్వబడిన బాధ్యతలలో సరిగ్గా లేనందువలన జరిగిపోవుచున్నది. ఒక వేళ అలా ఉండినట్లయితే మనము పరిశీలించి, వారియొక్క సహకారముచేత వాటిని సరి చేద్దాము. విజయము నిశ్చయము!**

- వీర శకం కొనసాగును...

# నైసుగా నరకం!

భాగం – 5

Hello Friends, మనలను తీసుకొని వెళ్లుటకు సాతాను ఉపయోగించే ఉచ్చే పాపము. అందులో ఒక ఉచ్చుగా అబద్ధమును గురించి గడచిన నెల స్పష్టముగా నేర్చుకున్నాము. Like అబద్ధము అనగా ఏమి? అబద్ధమును గురించి లేఖనము ఏమి చెప్పుచున్నది? ఎవరెవరు అబద్ధికులు? అబద్ధము అనే పాపము ఎవరి వద్ద నుంచి వచ్చుచున్నది? అబద్ధము చెప్పుటవలన కలిగే దుష్ప్రభావములు ఏమి? అని పలు ప్రశ్నలకు సమాధానమును తెలుసుకున్నాము. ఈ నెలలోను సాతాను ఉపయోగించే ఇంకొక ఉచ్చయినటువంటి 'మత్తు'ను గురించి మనము తెలుసుకొనబోవుచున్నాము.

## మత్తు

ఏమిటి మత్తా! అని ఆలోచించుచున్నారా? ఏ ఒక్క విషయములోను too extreme గ వెళ్ళుట మత్తు. కొందరు తలంచవచ్చును మత్తులో హత్యా మత్తు, మూర్ఖత్వపు మత్తు, రక్తము మత్తు, డబ్బు మీద మత్తు, ఇంకా కొందరికి త్రాగుడు మీద మత్తు ఇలా చాలా రకాలుగ మత్తులు ఉండగా మీరు దేనిని చెప్పుచున్నారు అని కొందమంది మాట్లాడుచున్నారు. English Bibleలో మత్తు అనబడే మాటకు drunkenness అని వ్రాయబడియున్నది. మద్యపానమును సేవించి, సేవించి అందువలన వచ్చే మత్తిల్లి ఉండుట కూడ మత్తే. ఇంకా క్లుప్తంగా త్రాగుడు అలవాటు, త్రాగుడుమత్తు అని చెప్పవచ్చును. ఈ కాలములో ఎక్కడ చూచినను ఈ పాపము పెరిగియున్నది. చిన్న పిల్లలు మొదలుకొని పెద్దలు వరకు వయోబేధములేకుండా అందరు త్రాగి




మత్తిల్లుచున్నారు. ఒక కాలములో పురుషులు మాత్రమే త్రాగారు. కాని కాలక్రమేణా మేము పురుషులకు తక్కువేమి కాదు, మాకు కూడ పురుషులవలె అన్ని హక్కులు కలవు అని చెప్పి త్రాగుటకు ప్రారంభించారు. ఈ కాలములో కుటుంబముగా కూర్చొని త్రాగుచున్నారు.

School, Collegeలో చదివే విద్యార్థినీ, విద్యార్థులు uniform dressలో త్రాగిన వీడియో Social Mediaలో వస్తూనే ఉన్నది. ఒక కాలములో, ఎందుకురా వాడు త్రాగుచున్నాడు అని అడిగినట్లయితే, 'అతడు చదవని వాడు అందువలన త్రాగుచున్నాడు' అని చెప్పేవారు. కాని ఈ కాలములో చదివిన వారే ఎక్కువగా త్రాగుచున్నారు. ఒక కాలములో ఎప్పుడైన త్రాగారు. కాని ఈ కాలములో New year party, Birthday party, Marriage Function, Job దొరికినట్లయితే treat, Promotion వచ్చినట్లయితే treat, బిడ్డ జన్మించినట్లయితే Treat అని అన్నిరకాలైన Occa-sionsలోను త్రాగుచున్నారు. కొందరు యవ్వన పురుషులు మరియు స్త్రీలు Night DJ, Pub, Club, Bar అని Alcoholic centreకు వెళ్ళి త్రాగి మత్తిళ్ళుచున్నారు. కొందరు కాలక్షేపము కొరకు త్రాగుచున్నారు, కొందరు గొప్పతనము కోసము త్రాగుచున్నారు, కొందరు తమకు ఉన్నటువంటి సమస్యలను మరచిపోవుటకు త్రాగుచున్నారు, ఇంకా కొందరు యవ్వనస్థులు గంజా, Cocaine, Heroin వంటి నిషేదించబడిన మత్తు పదార్థములను తెలియకుండా తీసుకొని వినియోగించి మత్తనుగొనుచున్నారు. ఇలా మనము జీవించుచుండే ఈ సమాజములో అనేకులు త్రాగి మత్తిళ్ళుగొనుచున్నారు. వారినే లేఖనము మత్తుదారులు అని చెప్పుచున్నారు.

ఈ "మత్తు" అనబడే పాపము ఏ కాలములోను లేని స్థాయి అనబడే స్థాయికి హెచ్చించబడియున్నది అంతే ఇది అంత్యకాలము లోకము యొక్క ముగింపునకు యేసయ్య యొక్క రాకడకు సూచన ఏమి అని శిష్యులు అడిగినప్పుడు, యేసు చెప్పిన అనేక సూచనలలో ఇది కూడ ఒక్కటి. 'మీ హృదయములు ఒకవేళ తిండివలనను మత్తువలనను ఐహిక విచారములవలనను మందముగా ఉన్నందున ఆ



దినము అకస్మాత్తుగా మీ మీదికి ఉరివచ్చినట్టు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి. (లూకా 21:34)




త్రాగుబోతులు దరిద్రలగుదురు సామెతలు 23:21; 21:17 అని లేఖనము చెప్పుచున్నది. సంపాదించే డబ్బులు అన్నిటిని త్రాగి, ఆస్తిని నాశనము చేసి, ఋణాలు చేసి ఋణగ్రస్తులుగా మారిపోవుచున్నారు సామెతలు. 23:29-35 వాక్యములలో మధ్యపానము సేవించి మత్తిల్లిగొనుటవలన కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకొనవచ్చును. చూడండి, లేఖనములో నోవా తాగి మత్తిల్లిగొనుటవలన తనయొక్క వస్త్రము తొలగిపోయినదానిని కూడ ఎరుగకుండ పడుకొనియున్నాడు (ఆది.9:21). మత్తు మనిషిని తడబడజేయును (యోబు 12:25). ఈ పాపము చేత అనేకులు వ్యాధి వచ్చి మరణించి పోవుచున్నారు. ఇందువలన అనేక స్త్రీలు వితంతువులగుచున్నారు. అనేక పిల్లలు తండ్రిలేనివారిగా ఉన్నారు. ఈ మత్తు అనబడే పాపము మన జివితములో శాపమును తీసుకొని వచ్చును (యెషయా 5:11). ఈ పాపము మనము ఈ ప్రపంచములో జీవించునప్పుడు మాత్రము మనకు ప్రభావమును తీసుకొనిరాదు, మనము మరణించిన తరువాతకూడ మన ఆత్మను నరకమునకు తీసుకొని వెళ్లును. మత్తునుగొనువారు పరలోక రాజ్యము వెళ్లుటకు కాదు (గల. 5:21; 1 కొరింథీ. 6:10).

### లేఖనము చెప్పే సలహా ఏమి?

మధ్యపానము చేత మత్తునుగొనువారు చీకటిలో నడిచేవారుగా ఉన్నారు. చీకటిలో నడిచేవారు మార్గము తెలియకుండా తడబడి, పలు విపత్తులను ఎదుర్కొనుట సంభవించును. కాబట్టి మత్తు కలిగినవారుగా నడుచుకొనకుండా పగటిపూట నడుచుకొనువారిగా చక్కగా నడవండి (రోమా 13:13) అని లేఖనము చెప్పుచున్నది. మరొక స్థలములో "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మపూర్ణులైయుండుడి. ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు" అని లేఖనము చెప్పుచున్నది (ఎఫెసీయులకు 5:18,19)

దీనిని చదివే యవ్వన సహోదరుడా, సహోదరి, పాపమునకు ఒక శక్తికలదు, పాపము సమాధానమును బాధించును, వ్యాధిని తీసుకొని వచ్చును, పాపము మిమ్ములను బానిసగా చేయును (యోహాను 8:34). అన్ని పాపములను వెనుక సాతాను తన క్రియను చేయుచున్నాడు. 'ప్రారంభములో సరదాగా త్రాగి ప్రారంభించి కాలక్రమేణ త్రాగి మత్తుగొను స్థాయికి బానిసనయ్యాను' అని తలంచుచున్నారా? ఇంకా కొందరు అది పాపము అని తెలిసి దానిని వదులుకొనలేకుండా తపించుచున్నారు? కలతచెందకుండి, యేసు క్రీస్తు మన పాపమును క్షమించువాడు మాత్రమే కాదు, పాపమునుండి విడుదలను అనుగ్రహించువాడు. అందుకొరకే, ఆయన రక్తము చిందించి మీ పాపమును మోసి సిలువలో సాతానును జయించారు. 'కుమారుడు మిమ్ములను విడిపించినట్లయితే నిజముగానే మీరు విడుదలనొందెదరు' అనబడే వాక్యమునుబట్టి మీరు నేడు మిమ్ములను అప్పగించుకొని, 'యేసయ్య, నా పాపమును క్షమించండి, పాపమునుండి విడుదలననుగ్రహించండి' అని ఆయన వైపు పిలుచునప్పుడు మీరు ఎన్ని సంవత్సరములుగా ఈ పాపమునకు బానిసగా ఉండినను యేసు క్రీస్తుయొక్క ఒక తాకుదల మిమ్ములను పూర్తిగ విడుదలచేయును.

**ప్రియమైన యవ్వనస్థులారా సాతానైనవాడు "మత్తు' అనబడే పాపములో నడిపించి నైసుగా మనలను నరకమునకు తీసుకొని వెళ్లుటకు తీవ్రముగా పనిచేయును. కాబట్టి మెలకువగాఉండి, స్పష్టమైన అవగాహన కలిగినవారిగా, జాగ్రత్తగా నడుచుకొని, ఈ పాపము ద్వారా వచ్చు నరక శిక్షకు తప్పించుకొనుడి. Okay Friends రాబోవు నెల నరకమునకు హేతువైన ఇంకొక పాపమును గురించి మనము తెలుసుకొందాం.**

# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన)

భాగం – 5

మనిషి యొక్క ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు, అధికబలమున్న యెడల ఎనుబది సంవత్సరములను (కీర్తనల. 90:10) దీనిని వివాహమునకు ముందు, వివాహమునకు తరువాత అని విభాగించినట్లయితే, వివాహమునకు ముందు గల రోజులు మాత్రమే తక్కువకాలము. ఉదాహరణకు ఒక మనుష్యుడు 25 వయస్సులో వివాహమయి, 75 సంవత్సరములవరకు జీవించినట్లయితే, ఇంచుమించుగా ఒక ఒక స్థాయిలో ఎక్కువైన రోజులు వివాహమునకు తరువాతనే వచ్చుచున్నవి. కాబట్టి వివాహ జీవితము ప్రతి ఒక్కరికి మధురముగా, సంతోషం, సమాధానం, ప్రశాంతత ఇచ్చేదానిగా ఉండవలెను అని దేవుడు కోరుచున్నాడు. దీనికి ప్రతి ఒక్క యవ్వనస్థుడు, యవ్వన సహోదరి దేవునికి సహకారమందించవలెను. కాని ఆ విధముగ "దేవుని చిత్తముచొప్పున జీవిత భాగస్వామిని ఎన్నుకొనెదము, ప్రభువు యొక్క సమయము వచ్చేవరకు వేచియుండెదను" అని ఒక యవ్వన సహోదరుడు, సహోదరి నిర్ణయించుకొనునప్పుడు అడ్డురాళ్ళను వేయును. అటువంటి అడ్డు రాళ్లను వాటిని అధిగమించుటకు పరిశుద్ధ లేఖనము ఇచ్చు సలహాను గురించి ఈ నెల చూచెదము.

## పాపము

క్రీస్తును ఎరుగుటకు ముందు లేదా ఎరిగినవెంటనే స్నేహితులకు ప్రాముఖ్యత ఇచ్చి, వారిని సంతోషపరచుటకు తెగింపుతో యవ్వనప్రాయములో సరదాగా ఏదైన పాపమునకు బానిసయైయుండవచ్చును. ఆ పాపము మీలో పాప తలంపును కలిగించవచ్చును. లేదంటే ఆ పాపమును గురించి ఎరిగిన వ్యక్తి, నీవు అంతా వివాహ జీవితమునకు తగినవాడు/తగినది



కాదు అని మిమ్మల్ని గుచ్చి చూపించవచ్చును. మనస్సు నొప్పించవచ్చును. మీరు కూడ, ఇప్పుడు ఏమి చేసేది అని జడియవచ్చును. సొమ్మసిల్లిపోయి కూర్చొనకండి. ఏలయనగా బాగా తెలుసుకొనండి, మనయొక్క దేవుడు ప్రియమైనవాడు; ఆయన పాపమును మాత్రమే ద్వేషించుచున్నాడు పాపిని కాదు. పాపులను రక్షించుటకే క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చారు (1 తిమోతి. 1:15). అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. (సామెతలు. 28:13). ఉదాహరణకు,

కళాశాల రోజులలో ఒక యవ్వనస్థుడు సరదాగ, స్నేహితులతో పొగత్రాగుట అలవాటు నేర్చుకొనియుండవచ్చును. వివాహ జీవితమునకు సిద్ధపడు సమయములో, అది పాపము అని గ్రహించేటప్పుడు, దేవుని సమూహములో కూర్చొని, మీ పాపము ఏదైనను దేవుని వద్ద తెలియజేయండి. దేవుని వద్ద క్షమాపణ అడగండి, తనను సిలువలో వ్రేలాడదీసుకొనినవారు తమ తప్పును గ్రహించుటకు ముందుగానే, 'తండ్రి వీరిని క్షమించండి' అని వారికొరకు బ్రతిమాలిన యేసు క్రీస్తు, మీరు మీ తప్పును గ్రహించి తెలియజేయునప్పుడు, మిమ్మల్ని క్షమించకుండా ఉంటారా. దేవుని ప్రసన్నత, దేవుని ప్రశాంతత మీ హృదయములో వచ్చు వరకు పోరాడండి ఇంకా ఏమి? మీరు పొందుకొనబోవు ఆశీర్వాదమును ఎవ్వరును అడ్డుపరచలేరు.

## తల్లిదండ్రులు



కొన్ని సందర్భములలో రక్షించబడని లేదా దేవునిని ఎరుగని తల్లిదండ్రులు, మీరు రక్షించబడిన జీవిత భాగస్వామిని పొందుకొనునప్పుడు వ్యతిరేకతను తెలియజేస్తారు. ఆ సమయమునందును ప్రభువు మీద మీ యొక్క భారమును ఉంచివేయండి. మూసివేయబడిన తలుపులను తెరచుటకు ఆయనద్వారా మాత్రమే అవుతుంది. ఒక సారి యేసయ్యను ఎరుగని కుటుంబములో పుట్టిన ఒక వ్యాపారస్థుని యొక్క కుమార్తె కళాశాల రోజులలో స్నేహితుల ద్వారా యేసు అనే రక్షకుని తెలుసుకున్నది. కళాశాల విరామములో చదువుకొనె వరకు ఎటువంటి సమస్య లేదు. కాని కళాశాల చదువును ముగించి ఇంటికి తిరిగినప్పుడు మాత్రమే దిగ్భ్రాంతి వేచియున్నది. తన తండ్రిగారు యేసయ్యను ఎరుగని ఇంకొక వ్యాపారస్థుని కుమారునితో తనకు వివాహమును నిశ్చయించియుండుటకు తెలుసుకున్నది. ఆమె వలన తట్టుకొనలేక పోయినది. యేసయ్యను స్తుతించకుండా, ప్రార్థించకుండా, లేఖనము చదువకుండా ఒకరోజు కూడ తన వలన జీవించుటకు కుదరదే, ఏమి చేసేది అని తెలియకుండా జడిసినది. పరిశుద్ధ గ్రంథములో కూడ ఎనిమిది స్థలములలో (నిర్గమ. 20:12; ద్వితీయో.5:16; మత్తయి. 15:4; మత్తయి. 19:19; మార్కు 7:10; మార్కు 10:19; లూకా 18:20; ఎఫెసీయు. 6:3) నీ తల్లిని తండ్రిని, నీ తల్లిని సన్మానించెదవుగాక అని వ్రాయబడియుండుటవలన తల్లిదండ్రులను ఎదిరించి మాట్లాడుటకు, వారియొక్క ఇష్టమునకు వ్యతిరేకముగా చేయుటకు మనస్సు కోరుకొనలేదు. తనయొక్క సమస్యను ఏ మనిషివద్దను చెప్పుకొనకుండ. ఆమె ఒంటరిగా ఉండినను ఉపవశించి పోరాడి యేసయ్య వద్ద ప్రార్థించింది. పలు రాత్రులు నిద్రపోకుండా రాత్రి మొత్తము ప్రార్థించింది. ముగింపులో దేవుడు లోకము ఇవ్వలేనటువంటి దేవుని సమాధానముతో ఆ యొక్క ప్రియమైన కుమార్తెయొక్క మనస్సు తెరచి, దేవుని వద్ద ప్రేమ చూపించువారికి సమస్తము మంచికి హేతువుగా జరుగుచున్నది అనబడే వాక్యమును ఇచ్చి ఓదార్చారంట. తరువాత ఆ కుమార్తె కలత చెందనులేదు, వివాహమునకు వ్యతిరేకతను తెలియజేయలేదు. వివాహము బాగా జరిగినది. మిక్కిలి భయముతోను, వణుకుతోనే యేసయ్యను ప్రేమించుటకు తన భర్త వద్ద చెప్పినప్పుడు, ఆయన కూడ తనను ఒక రహస్య క్రైస్తవుడిని అని, తనకు ఒక ప్రార్థించే భార్యను జీవిత భాగస్వామిగా ఇవ్వవలసినదిగా ఆయన చాలా రోజులుగా ప్రార్థించినట్లుగాను చెప్పారంట. మాటలతో వర్ణించలేనంత స్థాయికి ఇద్దరు సంతోషించారు. 'సాధించ లేనటువంటిది, ప్రార్థన ద్వారా సాధించవచ్చును' అని ఈ ప్రియమైన కుమార్తె నిరూపించినది కదా?

**ప్రియమైన పిల్లలారా, డబ్బు కొరకో, పదవికొరకో, అంతస్తుకొరకో ఆశపడేవారు లేదా త్రాగుడు అలవాటు వంటి ఏదైన పాప అలవాటుకు బానిసయైన అతి కొద్దిమంది కన్నవారు తప్ప మిగిలినవారు అందరు తమ పిల్లల యొక్క మంచి జీవితము కొరకే ప్రయాసపడెదరు. కాబట్టి వివాహ జీవితములో కన్నవారి ఆమోదము, ఆశీర్వాదము మిక్కిలి ఆవశ్యకము అన్నదానిని మరచిపోకండి.**

లేఖనమునకు వ్యతిరేకముగా వచ్చు మరిన్ని అడ్డురాళ్లతో NISUIN BERIYTH ప్రారంభమవుతుంది.